


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 268 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 16 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై
# జీఎస్టీ తగ్గించండి

- పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు
- రాష్ట్రంలోని వివిధ అంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.
- పొగాకు ధరలు తగ్గినందున రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడి
- బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఏడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- పొగాకు కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు ఖర్చు చేస్తోందని
- టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలన్నారు.



**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ని సీఎం చంద్రబాబు భోజనానికి ఆహ్వానించారు. దీంతో వారిద్దరూ ఉండవల్లిలోని సీఎం నివాసానికి చేరుకున్నారు. అనంతరం లంచ్ మీటింగ్‌లో ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై చర్చించారు. టొబాకో బోర్డు ద్వారా ఏపీలో పొగాకు కొనుగోళ్ల నిమిత్తం రూ.150 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విన్నవించారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు వివరించారు. పొగాకు కొనుగోళ్ల - మిగతా3లో




## పుణెలో ఘోర ప్రమాదం

- నదిలో కూలిన వంతెన..
- అనేక మంది గల్లంతు!
- వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం
- మిగతావారి కోసం గాలింపు



## సూపర్ సిక్స్ కాదు.. ఫస్ట్ బాల్‌కే కూటమి ఔట్

- వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చి చేతులు దులుపుకున్నారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారు
- కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తామన్నారు, ఏమైంది?
- తల్లికి వందనం పేరుతో కూటమి సర్కార్ మహా మోసం చేస్తోంది.



## ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు..

- అందుకు అంగీకరిస్తే ఆపేస్తాం
- ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడి
- పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదు
- మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉంది
- దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నాం




## తల్లికి వందనం సూపర్ సక్సెస్

- జగన్ కడుపుమంట మూడింతలు పెరిగింది: లోకేశ్
- మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు.
- ఆరుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు
- గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి

## ఇజ్రాయెల్-ఇరాన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి

ఇటీవల భారత్-పాక్ మధ్య తాను డీల్ కుదిర్చిన వైనం ప్రస్తావన.. అమెరికాతో వాణిజ్యం ద్వారానే ఇది సాధ్యమైందని వెల్లడి

సెర్బియా-కొసావో, ఈజిప్ట్-ఇథియోపియా వివాదాలనూ పరిష్కరించానన్న ట్రంప్

మధ్యప్రాచ్యంలో త్వరలో శాంతి నెలకొంటుందని ధీమా వ్యక్తీకరణ.. తాను ఎంతో చేసినా గుర్తింపు దక్కడం లేదని ఆవేదన

## మరోవైపు జెట్ స్పీడ్‌లో
# అమరావతి పనులు

### అమరావతిలో ముమ్మరంగా పనులు



**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాజధాని అమరావతి పూర్వవైభవం సంతరించుకుంటోంది. గత టీడీపీ సర్కార్‌లో కనిపించిన సందడి మళ్లీ మొదలైంది. 2019 ప్రథమార్థం వరకు రేయింబవళ్లు విద్యుత్ దీపాల వెలుగుల మధ్య యుద్ధ ప్రాతిపదికన సాగిన పనులు, ఆ తర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాకతో ఆగిపోయాయి. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. గత మే నెలలో ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌కు చోదకశక్తిగా అక్కరకురానున్న రాజధాని నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. రేయింబవళ్లు అని తేడా లేకుండా కార్మికులు, అధికారులు పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఐదు సంవత్సరాల నిర్లక్ష్యం వల్ల ఇనుప చువ్వలు తుప్పుపట్టి నేలచూపులు చూశాయి. కానీ కూటమి వచ్చిన ఏడాదిలోనే భవన నిర్మాణాలై తలెత్తుకొని నిల్చుంటున్నాయి. నిలిచిపోయిన - మిగతా3లో



## బాసరలో విషాద ఘటన... గోదావరిలో నీటమునిగి
# ఐదుగురు మృతి

పుణ్యస్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు గోదావరిలో మునిగి మృతి

మృతులంతా హైదరాబాద్ చింతల్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు

నీటి లోతుపై అవగాహన లేకపోవడమే ప్రమాదానికి కారణం

మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి, అధికారులకు కీలక ఆదేశాలు

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ..

### ఎయిర్ పోర్టుకు వచ్చిన దేశాధ్యక్షుడు

- ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ప్రారంభం
- తొలి విడతగా సైప్రస్‌కు చేరుకున్న భారత ప్రధాని
- విమానాశ్రయంలో మోదీకి ఆత్మీయ స్వాగతం పలికిన సైప్రస్ అధ్యక్షుడు
- భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండా
- రెండు దశాబ్దాల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్ సందర్శన



# సూపర్ సిక్స్ కాదు.. ఫస్ట్ బాల్‌కే కూటమి ఔట్

**హైదరాబాద్:** తల్లికి వందనం పేరుతో కూటమి సర్కార్ మహా మోసం చేస్తోందని ఆరోపించారు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. మీకు 15వేలు, మీకు 18వేలు ఇస్తామని ఎన్నికల ముందు బీరాలు పలికి ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చి చేతులు దులుపుకున్నారు అంటూ ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు అడుగుతున్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తామన్నారు, ఏమైంది?. తల్లికి వందనం పేరుతో కూటమి సర్కార్ మహా మోసం చేస్తోంది. రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు, ఇచ్చారా?. మీకు 15వేలు, మీకు 18వేలు ఇస్తామని ఎన్నికల ముందు బీరాలు పలికారు. మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆడబిడ్డ నిధి కింద రూ.1500 ఇస్తామన్నారు.. ఏమైంది?. మహిళలకు ఉచిత బస్సు ఇంకా ఎప్పుడు ఇస్తారు?. అన్నదాత సుఖీభవ కింద ఇస్తామన్న రూ.20వేలు ఎక్కడ?. రాష్ట్రంలో దాదాపు 88 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇవ్వాలి. సవాలక్ష ఆంక్షలతో పిల్లల సంఖ్య 66 లక్షలకు తగ్గించే కుట్ర చేస్తున్నారు. రాష్ట్ర ఖనిజ సంపదను రూ.9 వేల కోట్లకు తాకట్టు పెట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగే కార్యక్రమాలు జరగడం లేదని ప్రజలు అంటున్నారు. సూపర్ సిక్స్ ఏమో కానీ.. ఫస్ట్ బాల్‌కే కూటమి ఔట్ అని సెటైర్లు వేశారు.

**ప్రశ్నలు చంద్రబాబుకు నచ్చవు..**

ఎవరైనా ప్రశ్నిస్తే చంద్రబాబుకు ఇష్టం ఉండదు. అది ప్రజలు అయినా ప్రతిపక్షం అయినా సరే. ఆర్థికశాఖ మీరే రివ్యూ చేస్తే మరి ఆర్థికశాఖ మంత్రి ఏం చేస్తున్నారు. ఏపీఎండీసీని శాశ్వతంగా తాకట్టు పెట్టారు. ఎన్నికల ముందు ఇంటి ఇంటికి వెళ్లి అబద్దాలు చెప్పారు. అధికారం లోకి వస్తే ఒకటికి నాలుగురెట్లు హామీలు ఇస్తామన్నారు. ఇప్పుడిపుడే ప్రజలకు మొత్తం అర్థం అవుతుంది. మీరు చెప్పింది చేయక పోతేనే ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.




**ఇప్పుడు శ్రీలంక కావడం లేదా?**

మా హయాంలో ఒక పథకం ఒకరోజు ఆలస్యం అయితే మీడియా హడావుడి చేసింది. మరి ఇప్పుడు ఏమైంది ఒక్కరూ ప్రశ్నించరు. ఇప్పుడు మీరు మాకంటే ఎక్కువ అప్పులు చేస్తుంటే శ్రీలంక అవడం లేదా?. సంక్షేమ పథకాల్లో పీపీపీ కాన్సెప్ట్ ఏంటో అర్థం కావట్లేదు. పథకాల పేర్లు అయితే బాగుంటాయి. కానీ ఒక్కటి నెరవేరదు. టీడీపీకి పునాది సినిమా ఫీల్డ్ అందుకే పథకాల పేర్లు బాగుంటాయి. యువగలం పేరుతో యువకులను మోసం చేశారు. 20 లక్షల మంది యువకులను మోసం చేశారు. పోయిన బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయించినట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. మరి ప్రజలకు ఇచ్చారా?. ఆస్తి పోయినా ఆరోగ్యం పోయిన సంపాదించుకోవచ్చు. చంద్రబాబు ప్రతీసారి మోసాలతో క్రెడిబిలిటీ పోగొట్టుకున్నారు. బడ్జెట్ బుక్కులో ఎంత అప్పు ఉందనే సమాచారం కూడా పెట్టలేదు.

**ప్రశ్నిస్తాన్న వ్యక్తి ఎక్కడ?**

మేము ఎం చేస్తామో అది చెప్తాం. మీరేమో ఇవ్వబోతున్నాం.. రాబోతుంది అని చెబుతారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సంక్షేమ క్యాలెండర్ ఇచ్చి మరీ మేము.. ప్రతి నెల ఒక పథకం అమలు చేశాం. చంద్రబాబు అధికారంలోకి వచ్చినపుడే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి అని చెప్పారు. మాకంటే ఎక్కువ ఇబ్బందులు ఉన్నాయా?. కరోనా కూడా ఏమి లేదు కదా. మీ బడ్జెట్‌కు మా బడ్జెట్‌కు తేడా 10వేల కోట్లే. కానీ మీ డబ్బంతా ఎటు పోయింది?. ఒక్క సంక్షేమం అమలు చేయలేదు. ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ఎటు పోయాడు. బయట వ్యాపారం జరగడం లేదు. సాయంత్రం 7 గంటలకే షాపులు అన్ని బంద్ అవుతున్నాయి. రాత్రి అయినా కూడా వెలుగులతో నడిచేది వైన్ షాప్ మాత్రమే. ఏపీ లో ప్రజలు మల్లి అప్పుల్లో మునుగుతున్నారు. మళ్లీ కాల్ మనీ వ్యవహారం జరుగుతుంది. వ్యాపారాలు లేక ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. సంపద సృష్టిలో వైఎస్సార్‌సీపీ హయంలో చివరి ఏడాది పది శాతం సంపద పెంచాం. మీరు మూడు శాతం పెంచారు. మరి ఎవరిది సంపద సృష్టి. అప్పు మాత్రం 30 శాతం పెంచారు. జీఎస్టీ వసూళ్ళలో కూడా 24 శాతం తగ్గింది. కానీ, చరిత్రలో అత్యధిక జీఎస్టీ వసూలు అని అబద్దాలు చెప్తున్నారు.

**ఉద్యోగులకు మోసం..**

ఉద్యోగులను చంద్రబాబు ప్రభుత్వం అడ్డంగా మోసం చేసింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకుంది. రాష్ట్ర విభజన జరిగినపుడు పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్‌లో 2014 ఏడాదికి 32,990 కోట్లు ఉండగా అందులో ఆంధ్ర భాగం 19,130 కోట్లు దక్కింది. దాన్ని కాస్త చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయేసరికి అది 76,516 కోట్లకి పెంచారు. మా ప్రభుత్వం దిగిపోయేసరికి దాన్ని 76,038 కోట్లకు తగ్గించాం. 478 కోట్లు మేము తిరిగి ఉద్యోగులకు కట్టేశాం. ఇది ఉద్యోగులు బాగా గమనించాలి. దాదాపు 57వేల కోట్లు ఉద్యోగుల డబ్బులు వాడుకుంది బాబు ప్రభుత్వం.

**సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు..**

ఎంతోమంది ప్రముఖ జర్నలిస్టులు వారి అభిప్రాయం తెలియజేస్తారు. కానీ, కొమ్మినేని మీద అంత ద్వేషం ఎందుకు?. ఆయన వయసు చూసైనా బాధ అనిపించలేదా?. మీ కోపాన్ని జర్నలిస్టుల మీద చూపిస్తారా?. జర్నలిస్టుకు ఉండాల్సిన హక్కులు కాపాడాలని సుప్రీంకోర్టు చెప్పింది. ప్రజా పరిపాలన చేయండి.. అంతేకానీ.. కోపం, ద్వేషంతో కూటమి పాలన నడుస్తోంది. మీటింగ్స్ పెట్టి మరి వైఎస్సార్‌సీపీ ఓటు వేస్తే పథకాలు ఇవ్వద్దని చెప్పడం అన్యాయం. మీరు ఒక్క పార్టీకి మాత్రమే ముఖ్యమంత్రి కాదు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రస్తుతం ఉద్రిక్తంగా మారిన ఇజ్రాయెల్-ఇరాన్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు చర్చల ద్వారా ఓ ఒప్పందానికి రావాలని, ఇటీవల తాను భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదిర్చిన తరహాలోనే ఇజ్రాయెల్-ఇరాన్ కూడా ఓ ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు. ఇది కూడా సాధ్యమవుతుందని భావిస్తున్నానని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. "ఇరాన్, ఇజ్రాయెల్ ఓ ఒప్పందం చేసుకోవాలి, కచ్చితంగా చేసుకుంటాయి. గతంలో నేను భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదిర్చినట్లే ఇది కూడా జరుగుతుంది. అమెరికాతో వాణిజ్యాన్ని (ట్రేడ్) ఉపయోగించి ఇరు దేశాల అద్భుతమైన నేతలతో చర్చలు జరిపి, సహేతుకత, సమన్వయం, వివేకాన్ని తీసుకువచ్చి, వారిని త్వరితగతిన ఓ నిర్ణయానికి వచ్చేలా చేసి, వివాదాన్ని ఆపగలిగాను!" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. కేవలం భారత్-పాకిస్తాన్ వివాదమే కాకుండా, తాను మరికొన్ని అంతర్జాతీయ సమస్యలను కూడా పరిష్కరించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. "నా మొదటి విడత అధ్యక్ష పదవీకాలంలో, సెర్బియా, కొసావోలు దశాబ్దాలుగా తీవ్రంగా ఘర్షణ పడుతుండేవి. ఆ చిరకాల వివాదం యుద్ధంగా మారేందుకు సిద్ధంగా ఉండేది. నేను దాన్ని ఆపాను. గత అధ్యక్షుడు బైడెన్ కొన్ని తెలివితక్కువ నిర్ణయాలతో దీర్ఘకాలిక అవకాశాలను దెబ్బతీశారు, కానీ నేను దాన్ని మళ్ళీ సరిచేస్తాను!" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈజిప్ట్, ఇథియోపియాల మధ్య నైలు నదిపై నిర్మిస్తున్న భారీ డ్యామ్ విషయంలో తలెత్తిన వివాదాన్ని కూడా తానే పరిష్కరించానని ఆయన తెలిపారు. "నా జోక్యం వల్లే, కనీసం ఇప్పటికైనా అక్కడ శాంతి నెలకొంది, అది అలాగే ఉంటుంది! అదేవిధంగా, ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య కూడా త్వరలోనే శాంతి నెలకొంటుంది! ప్రస్తుతం అనేక ఫోన్ కాల్స్, సమావేశాలు జరుగుతున్నాయి. నేను చాలా చేస్తాను, కానీ దేనికీ నాకు గుర్తింపు రాదు, అయినా ఫర్వాలేదు, ప్రజలకు అర్థమవుతుంది"

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ..



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సైప్రస్‌కు చేరుకున్నారు. కెనడా, క్రొయేషియాలను కూడా సందర్శించనున్న ఈ పర్యటనకు సైప్రస్‌తో శ్రీకారం చుట్టారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సైప్రస్‌లోని విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, ఆర్థిక మంత్రి కాన్‌స్టాంటినోస్ కోంబోస్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, గాఢమైన సంబంధాలకు అద్దం పడుతోంది. తన రాకకు సంబంధించిన చిత్రాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ కూడా ఎక్స్ ద్వారా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సైప్రస్‌కు స్వాగతం! యూరోపియన్ యూనియన్ ఆగ్నేయ సరిహద్దు, మధ్యధరా సముద్ర ముఖద్వారం వద్ద ఇది ఒక చారిత్రాత్మక పర్యటన. అపరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇది ఒక నూతన అధ్యాయం. మనం కలిసికట్టుగా మరింత పురోగతి సాధించడానికి, పరివర్తన చెందడానికి, మరింత అభివృద్ధి చెందడానికి వాగ్దానం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలుపుతూ, "సైప్రస్‌లో అడుగుపెట్టాను. విమానాశ్రయంలో నన్ను స్వాగతించినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు నా ధన్యవాదాలు. ఈ పర్యటన భారత్-సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత ఊపునిస్తుంది" అని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సాంకేతికత వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునే మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

## బాసరలో విషాద ఘటన... గోదావరిలో నీటమునిగి ఐదుగురు మృతి



తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బాసరలో గోదావరి నదిలో పుణ్యస్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో బాసరలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులంతా హైదరాబాద్‌లోని చింతల్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం గమనార్హం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజస్థాన్‌కు చెందిన ఒక కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. ఈ కుటుంబంలోని మొత్తం 18 మంది సభ్యులు ఆదివారం బాసరలోని సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించేందుకు వచ్చారు. ఆలయ దర్శనానికి ముందు, సంప్రదాయం ప్రకారం నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు యువకులు నదిలోకి దిగి, నీటి ప్రవాహంలో లోపలికి వెళ్లారు. నీటి లోతుపై సరైన అంచనా లేకపోవడంతో వారు ఒక్కసారిగా మునిగిపోవడం ప్రారంభించారు. నది ఒడ్డున ఉన్న కుటుంబ సభ్యులు ఇది గమనించి కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, నిపుణులైన ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. మృతులను రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌లుగా గుర్తించారు. వీరంతా 20 ఏళ్ల లోపు వయస్సు వారే కావడం మరింత ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గోదావరి ఘాట్ వద్ద తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణమే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి, అధికారులకు ఆదేశాలు**

ఈ దుర్ఘటనపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదుగురు యువకుల మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నదులు, నీటిపారుదల ప్రాజెక్టుల వద్దకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాలు, నదులు, ప్రాజెక్టుల వద్ద లోతును తెలియజేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జనవరిలో కొండపోచమ్మ జలాశయంలో ఐదుగురు హైదరాబాద్ విద్యార్థులు సెల్ఫీ తీసుకునే ప్రయత్నంలో నీట మునిగి చనిపోయారని, అలాగే వారం రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకులు గల్లంతయ్యారని మంత్రి గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి

-మొదటిపేజీ తరువాయి

నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే రూ.300 కోట్లలో టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలంటూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలను టొబాకో బోర్డు ద్వారా నియంత్రించేలా చట్ట సవరణ చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు. ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంపై పునరాలోచన చేయాలని పీయూష్ గోయల్‌ను చంద్రబాబు కోరారు. దిగుమతి సుంకం తగ్గించడం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని.. తీవ్రంగా నష్టపోతారని కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం.. కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలకూ ఇబ్బందికరంగా ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో ఆ దేశంతో చర్చలు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు. సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకం ఏపీలోని 8 లక్షల మంది ఆక్వా రైతులపై ప్రభావితం చూపుతోందని సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఏపీ ఆక్వా రైతులపై ఈ భారాన్ని తగ్గించేలా చొరవ తీసుకోవాలని కేంద్రమంత్రికి విన్నవించారు. మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ని సీఎం చంద్రబాబు కోరారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్టు పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## తల్లికి వందనం సూపర్ సక్సెస్..

**అమరావతి:** తల్లికి వందనం సూపర్ సక్సెస్ అవ్వటంతో తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి కడుపు మంట మూడింతలు పెరిగిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. ఆరుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదని వెల్లడించారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయన్నారు. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం జగన్ రెడ్డి బ్రాండ్ అని దుయ్యబట్టారు. వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం.. చెయ్యనివ్వమని స్పష్టం చేశారు. జగన్ రెడ్డికి కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.. కాస్త తగ్గుతుందని ఎద్దేవా చేశారు.

## మరోవైపు జెట్ స్పీడ్‌లో అమరావతి పనులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ భవనాలు, రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అమరావతిలో వేల మంది కార్మికులతో ప్రస్తుతం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాత్రిళ్లు రాజధాని వైపు చూస్తే విద్యుత్ వెలుగుల్లో యంత్రాలతో పోటీపడుతూ పనులు చేస్తున్న కార్మికులను చూడొచ్చు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల కోసం గుత్తేదారులు పని ప్రదేశాల వద్ద షెడ్లతో తాత్కాలిక నివాస సముదాయాలను ఏర్పాటు చేశారు. వారికి తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను కల్పించారు. పశ్చిమ బెంగాల్, తెలంగాణ, బిహార్, ఒడిశా, వంటి రాష్ట్రాలకు చెందిన వారు వచ్చారు. మరోవైపు రాజధాని అమరావతిలో కూటమి ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన భూగర్భ విధానంలో విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు హెచ్‌డీపీఈ సిలికాన్ పైపుల నిర్మాణం చేస్తోంది. శనివారం రాజధాని గ్రామం ఉద్ధండరాయునిపాలెం వద్ద సీడ్ యాక్సెస్ రహదారి (ఈ-3) పక్కన ఎన్‌సీసీ గుత్తేదారు సంస్థ పనులను మొదలుపెట్టింది. ఐదు పైపులను ఒకదానిపై ఒకటి లేయర్లుగా అమర్చుతున్నారు.

## 'ఏడాదంతా మోసమే.. అంతా అభూత కల్పనే'



**తిరుపతి:** అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉందని విమర్శించారు తిరుపతి, చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడుడ భూమన కరుణాకర్‌రెడ్డి. తమ నాయకుడు వైఎస్ జగన్.. రూ. 2 లక్షల 80 కోట్లు డీబీటీ రూపంలో ప్రజలకు నేరుగా అందిస్తే అంతకంటే ఎక్కువ ఇస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేశాడన్నారు. ఈరోజు(ఆదివారం, జూన్ 15వ తేదీ) 'జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం' అనే పుస్తకాన్ని భూమన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్‌కే రోజా, ఎమ్మెల్సీలు సిఫాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎమ్మెల్యే సునీల్, విజయానందరెడ్డి, నూకతోటి రాజేష్, తిరుపతి పార్లమెంట్ పరిశీలకుడు చవ్వా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా భూమన మాట్లాడుతూ.. 2 కోట్ల 7 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇవ్వకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. నిరుద్యోగ భృతి రూ. 3 వేలు ఇస్తామని చెప్పిన వ్యక్తి.. ఈ రోజు మోసం చేసిన విషయం కళ్లకు కనపడుతోందన్నారు. 30 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం మోసం. రైతులకు రూ. 20 వేలు ఇస్తామని మోసం. తల్లికి వందనపై ప్రశ్నించే వాళ్లకు బెదిరింపులు. ఈ ఏడాది మొత్తం మోసాలు చేశాడు.. ఒక అభూత కల్పనతో మోసగించాడు. వైఎస్సార్‌సీపీ వాళ్లపై దాడులు చేయించి కేసులు పెట్టి జైల్లో పెట్టించాడు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు పొడిచారు' అని భూమన ధ్వజమెత్తారు.

## తల్లికి వందనంపై వైసీపీవి అసత్య ఆరోపణలు

**హైదరాబాద్:** తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి రూ. 15వేలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీవ్యాప్తంగా తల్లికి వందనం పథకాన్ని 65లక్షల మందికి అందజేశామని చెప్పారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం మీడియాతో మంత్రి కొండపల్లి మాట్లాడారు. తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్. చదువు ఒకటే భవిష్యత్‌ను మారుస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని ఉద్ఘాటించారు. విద్యార్థులకు సిలబస్‌లో అనేక మార్పులు చేస్తున్నామని అన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెరుగైన విద్యాభోదన అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్‌కు తమ ప్రభుత్వం మంచి బాటలు వేస్తోందని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్నారు కానీ...ఒకరికే ఇచ్చారని అన్నారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్. వైసీపీ చేస్తున్న ఆరోపణలను ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు దారుణంగా ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం 16 జూన్ 2025




www.viswamvoice.com

# సామాన్య ప్రజా మీడియా ప్రజల పక్షాన రాష్ట్ర ప్రయోజనాలకు వెన్ను దన్నుగా నిలవాలి

**ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేట్ మీడియా ఆధిపత్యంతో రాష్ట్ర భవిష్యత్ నాశనం**

**ఎపి ప్రయోజనాలను గాలికి వదిలి వర్గ పోరులో కార్పొరేట్ మీడియా ..**

**ప్రత్యేక హెూదా జరిగిన అన్యాయం పై కార్పొరేట్ మీడియా ఎన్నడు స్పందించదు**

**మేడా శ్రీనివాస్ , ఆవేదన ,**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బూతు డిబేట్లతో మీడియా ప్రతిష్టను మంట గలుపుతున్న కార్పొరేట్ మీడియాను ప్రజలు భహిష్కరించాలంటు రాష్ట్రీయ ప్రకా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారంతపు సమావేశంలో వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రజలను కోరారు . భారతదేశంలోనే 4వ ఎస్టేట్ గా పేరు గాంచిన మీడియా రంగం కార్పొరేట్ మీడియా కాలుష్యంలో చిక్కుకుందని ,ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఖరీదైన వ్యాపార కేంద్రంగా స్థిరపడిందని , వారి కార్పొరేట్ మీడియాతో ఆధిపత్య పోరుకు మార్గం చేసుకుంటున్నారు . ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రం లో వున్నటు వంటి కార్పొరేట్ మీడియా దినచర్య ఎలా ఉందంటే ఎన్ టి ఆర్ ,చంద్రబాబు,వై ఎస్ ఆర్ కుటుంబం కోసం, వారి వారి వ్యక్తిగత విషయాలు కోసమే ప్రజలును బలవంతంగా వీక్షించే విధంగా టెన్షన్స్ క్రియేట్ చేస్తు గాలి వార్తలు చదువుతు వాస్తవ చరిత్రను కనుమకరుగు చేస్తున్నారు.వేల సంవత్సరాలనుండి తెగులు బాషకు, ఆంధ్ర రాష్ట్రానికి ఒక గొప్ప చరిత్ర ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఒక్క ఎన్ టి ఆర్ తోనే ప్రారంభం అయినట్టు మైదాన వార్తలు చదువుతు ఈ తరం యువతకు నిజాలను తెలియనీయటం లేదు . వాస్తవానికి నందమూరి కుటుంబానికి , ఎన్ టి ఆర్ కు ఏ గొప్ప చరిత్ర లేకపోయినప్పటికి పెట్టుబడి దారుల సొంత కార్పొరేట్ మీడియాతో కిరాయి వార్తలు చదువుతూ ఆంధ్రప్రదేశ్ లోగల వాస్తవ చరిత్రకు మకిలి పట్టిస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.

భారతదేశంలోనే ఏ రాష్ట్రానికి లేనటువంటి వెల కట్టలేని సంపద ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పటికి ఈ రాష్ట్రంలో వున్న పేదరికం ఏ రాష్ట్రంలో లేకపోయింది . ఆంధ్ర రాష్ట్ర సంపద మొత్తం కార్పొరేట్ శక్తులు , ఇతర రాష్ట్ర రాజకీయ అవసరాలకు దోచుకు పోతున్నారు . ఆంధ్ర రాష్ట్ర పాలకుల సొంత బలహీనతలు రాష్ట్ర భవిష్యత్ కు శాపంగా మారుతున్నాయి . ఇప్పటికి మెరుగైన వైద్యం, విద్య ఆంధ్రులు పొందలేక పోతున్నారు . ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేట్ మీడియా చేష్టలు తాలిబాన్ ఉగ్రవాదం కన్నా ప్రమాదంగా మారాయి . నేటి కార్పొరేట్ మీడియా వ్యభిచారులను సెలబ్రేటిలు గాను , దొంగలను పాలకులు గాను చిత్రికరిస్తు ప్రజలు నిజాలను మరిచిపోయేలా చేస్తున్నారు. దొంగలకు , నేరగాళ్లకు , వ్యభిచారులకు ఇచ్చే ప్రాధాన్యత సామాన్యులకు , సంఘ సేవకులకు ఇవ్వలేక పోతున్నారు . భూమి గుద్రంగా వున్నట్టు వీరి కార్పొరేట్ మీడియా మొత్తం నేరగాళ్ళ చుట్టూనే తిరుగుతుంది . కార్పొరేట్ మీడియా వార్తలను ప్రజలు నమ్మకపోయినా బలవంతంగా పదే పదే చూపిస్తు చరిత్ర లేని కుటుంబాల చరిత్రను గ్రామాల్లో చర్చించుకునే విధంగా చేస్తున్నారు . రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలు, కనీస వసతులు, మౌలిక సదుపాయాలు ప్రజలను వెక్కిరిస్తున్నా కార్పొరేట్ మీడియాకు మాత్రం సన్నిడియోల్ శృంగార సన్నివేశాలు, సమంత విడాకులే వీరి మీడియాకు ప్రధాన వార్తలుగా ప్రచురించటం ఆంధ్రులు దురదృష్టంగా బావిస్తున్నారని ఆయన సూటిగా తెలిపారు . విభజన హామీలను అమలు చేయకుండా , ప్రత్యేక హెూదా ఊసే లేకుండా ఆంధ్రప్రదేశ్ కు మోదీ సర్కిర్ పచ్చిగా దగా చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నిక కాబడిన పాలకులకు గల సొంత బలహీనతలకు మోదీ సర్కార్ ను ప్రశ్నించే సత్తా లేకుండా నర్తనశాల ల వలే ఆంధ్ర రాష్ట్ర ప్రగతిని సర్వ శాసనం చేస్తున్నారు. భారత దేశానికి కార్పొరేట్ మీడియా శాపంగా మారింది . స్వచ్ఛమైన మీడియా వ్యవస్థలో కార్పొరేట్ మీడియా దొంగలు దూరి మీడియా విలువలను కాలరాస్తున్నారు . ప్రత్యేక హెూదా, విభజన హామీలకు మోదీ సర్కిర్ , ఆంధ్రప్రదేశ్ పాలకులు చేస్తున్న దగా, మోసం ఆంధ్ర రాష్ట్ర కార్పొరేట్ మీడియా కంటికి కనపడవు . దొంగలను, వ్యభిచార ముఠా లను రాత్రికి రాత్రి సెలబ్రిటీ లుగాను, రాజకీయ నేతలుగా శృతి మించిన మీడియా ప్రచారం కల్పించి సామాజిక విద్రోహన్ని ప్రోత్సహిస్తుంటారు . సమస్యలను, నిజాలను భూ స్థాపితం చేయటం నేటి ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ మీడియాకు అలవాటుగా మారింది . ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ మీడియా రాజకీయ పాలకులకు మించిన విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారు . ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ మీడియా లో అత్యధికులు కులాలను , మతాల ను రెచ్చగొడుతు , శాంతి భద్రతలను వ్యూహాత్మకంగా కిరాయి మూకలతో రెచ్చ గొట్టి వారికి అనుకూల కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టికి మేలు చేయమే వీరి జర్నలిజం గా నేడు శాసిస్తున్నారు. సమాజాన్ని బాదిస్తున్నారు. సామాజిక విద్రోహనికి , వ్యవస్థ విష కాలుష్యానికి నేటి కార్పొరేట్ మీడియా చేస్తాలే కారణం అని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు . ఆంధ్రప్రదేశ్ కు ప్రకృతి ప్రసాదించిన అన్ని వనరులు పుష్కాలంగా ఉన్నటువంటి రాష్ట్రం. ఇంత గొప్ప రాష్ట్రం పై మోదీ సర్కిర్ పగపట్టింది. ఆంధ్ర రాష్ట్ర పాలకులు అవినీతి రాజకీయ దాహానికి బానిసలుగా మారి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను సర్వ నాశనం చేసేస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ లో వున్నటు వంటి కార్పొరేట్ మీడియా ఒక నాటి రాక్షసులుగా పేరు గాంచిన రజాకార్లుగా సమాజాన్ని భయపెడుతున్నారు . భ్రష్టు పట్టిస్తున్నారు. అత్యంత విలాస జీవితాలు గడుపుటకు అలవాటు బానిసలుగా మారిపోయారు . ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపార రాజకీయ పార్టిల కన్నా కార్పొరేట్ మీడియా ప్రమాదంగా మారింది. ఆంధ్రప్రదేశ్ లో సమస్యలు కనపడవు, కనీస వసతులు, మౌలిక సదుపాయాలు ఊసే ఉండవు . మెడికల్ మాఫియా, నిత్యావసర సరుకుల మాఫియా, మానవ అక్రమ రవాణా , మహిళల అదృశ్యం , మహిళలు , బాలికలు పై హత్య ఘటనలు , మానభంగాలు, విద్యా, వైద్య దోపిడి, పర్యావరణ కాలుష్యం లాంటివి ప్రస్తుత కార్పొరేట్ మీడియాకు కనపడవు. నిత్యం నందమూరి, నారా, వైఎస్ఆర్ కుటుంబ సమస్యల చుట్టూనే కార్పొరేట్ మీడియా భజన చెస్తుందని , అదే జర్నలిజంగా మమా అనిపిస్తు గ్రామాల్లో ప్రజల మేధస్సు ను ప్రక్క దారి పట్టిస్తున్నారు . నేడు ఆంధ్రప్రదేశ్ లో వీధి వీధి న గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుంది. యువత జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్కరు ప్రభుత్వ విధులు, పౌరుల హక్కులు పై కాకుండా అవినీతే ప్రధానంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ దారుణాలు కార్పొరేట్ మీడియా కంటికి కనపడటం లేవా ! నిత్యం రంకు గొడవలు, బూతు డిబేట్ల పై వున్న ద్యాశ ప్రజా సమస్యల పైన సామాజిక భద్రత పైన కనీసం దృష్టి సారించకుండా కార్పొరేట్ మీడియా ప్రతినిధులుగా చలామణి అవ్వటం సిగ్గుచేటని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.

## సాగునీటి కాలువలపై అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు.

**పట్టించుకోని రెవెన్యూ,నీటిపారుదల,ప్రజా ప్రతినిధులు.**

**భవిష్యత్తులో 216వ జాతీయరహదారి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం.**

**దిక్కుతోచని స్థితిలో రైతంగం.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** 216వ జాతీయ రహదానికి అనుకొని ఉన్న గుమ్మల్లదొడ్డి కొనేటి వారి చెరువు నుండి సుమారు 800ఎకరాల నీరు జంబుపట్నం బలరామయ్య చెరువుకు వెళ్లే సాగునీటి కాలువపై ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ కాలువ గతంలో సుమారు 40 మీటర్ల పైబడి వెడల్పుగా ఉండేది. ఇటీవల జాతీయరహదారి 216 పేరుతో సగం కాలువను రోడ్ లో కలిపేయగా, ఇదే అదునుగా చూసుకొని కాలువ కు అటువైపు ఉన్న రియల్ ఎస్టేట్ రైతులు మిగిలిన కాలువను పూడ్చివేసి యదేచ్చగా కాలువకు అడ్డంగా, అక్రమ కట్టడాలు జోరుగా సాగిస్తున్నారు.ఇటువైపు రెవెన్యూ, నీటిపారుదలశాఖ, ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని, జాతీయ రహదారి ప్రక్కనే ఇంత తతంగం జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ అక్రమ నిర్మాణాల వల్ల జూలై, ఆగస్టు నెలలో వచ్చే వరదల వల్ల జాతీయ రహదారి పై ట్రాఫిక్కు తీవ్రతం ఏర్పడడంతో పాటు వందలాది ఎకరాల వరి పొలాలకు ముంపు తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. సాగునీటి కాలువల పై అక్రమ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేకపోయినా రియల్ ఎస్టేట్ రైతులు తమదైన శైలిలో అడ్డుగోలుగా వాదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎదుగుదలకు వందలాది మంది రైతుల జీవితాలను పణంగా పెడుతున్నారని, సంబంధితశాఖల అధికారులు "చేతులు కాలేకబి ఆకులు పట్టుకున్న" చందనంగా వ్యవహరించడం పై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య వల్ల పెను తుఫాను రేగకముందే అధికారులు, ప్రజాప్రతినిధులు, దృష్టి సారించి భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలని పలువురు కోరుతున్నారు. మరి అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందిస్తారో, మనకెందుకులే అని సమయానుకూలంగా వ్యవహరిస్తారో వేచి చూద్దాం.

## విజయవంతమైన జెడిఆర్ఎఫ్ సమావేశం

**జర్నలిస్టుల భద్రతే లక్ష్యంగా జెడిఆర్ఎఫ్ పనిచేస్తుంది.**

**తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా పెంకే శ్రీనివాస్ నియామకం.**






**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆదివారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో వై జంక్షన్ వద్ద ఆనం రోటరీ హాల్ నందు జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ ఫారం( జెడిఆర్ఎఫ్) ఉభయ గోదావరి జిల్లాల విలేకరుల సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జెడిఆర్ ప్రధాన అజెండాపై హాజరైన జర్నలిస్ట్స్ ఆనందం వ్యక్త పరిచారు. విలేఖరులతో సభ విజయవంత మైనది.ఈ కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ సెక్రెటరీ జి. మురలీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు పూలతోట కృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. ప్రసంగంలో సంస్థను ఉద్దేశించి జాతీయ కార్యదర్శి మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ విలేకరుల సంక్షేమం కోసం ఎన్నో యూనియన్లు ఆవిర్భవిస్తున్నాయి కానీ ఒకటి కూడా విలేకరులకు అండగా ఉండకుండా ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలకు కొమ్ము కాస్తూ విలేకరుల్ని కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోవడంలేదని కానీ మన జేడీఆర్ఎఫ్ సంస్థ అలాంటిది కాదని విలేకరుల సంక్షేమం,భద్రతే ధ్యేయంగా పాటుపడుతుందని, అందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేటట్టు మన సంస్థ పని చేస్తుందని అలాగే జర్నలిస్టులపై తప్పుడు కేసులు కొంతమంది కక్షతో పెడుతూ ఉంటారని అలాంటి తప్పుడు కేసులపై సంస్థ బాధితులకు అండగా నిలబడి సత్వర పరిష్కారానికి అధికారులపై ఒత్తిడి తెచ్చి జర్నలిస్టులకు అండగా ఉంటామని మాట్లాడడం జరిగింది అధ్యక్షుడు పూలతోట కృష్ణ మాట్లాడుతూ 2022లో ప్రారంభించిన జర్నలిస్ట్ డెమొక్రటిక్ రైట్స్ ఫోరం అనతి కాలంలోనే చాలామంది విలేకరుల మన్ననలు పొంది ఐదు రాష్ట్రాల వరకు విస్తరించిందని విలేఖరులకు ఎల్లపుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ సంస్థని బలోపేతం చేయడానికి విలేకరులు అందరు సభ్యత్వాలు తీసుకొని జాయిన్ అవ్వాలని కోరారు. ఉభయగోదావరి జిల్లాలో ఆదివారం జరిగిన సమావేశంలో అందరూ బాగా కష్టపడి పని చేశారని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మెచ్చుకున్నారు. జెడిఆర్ఎఫ్ సంస్థ ఒక భరోసా ఒక భద్రత ను విలేకరులకు కల్పిస్తుందని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంటూరు కృష్ణ,జిల్లాల రీజనల్ సెక్రటరీ తాటికొండ నరసింహారావు, ఉత్తరాంధ్ర రీజనల్ సెక్రటరీ వాంద్రాశి.సత్యదేవ్ వక్తలు కేతా. శ్రీనివాస్,డి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు రాజమహేంద్రవరం జర్నలిస్ట లు భారీ స్థాయిలో పాల్గొని సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది.

తూర్పుగోదావరి జిల్లా జెడిఆర్ఎఫ్ అధ్యక్షుడిగా పెంకే శ్రీనివాస్.

**ఉభయ గోదావరి జిల్లాల జెడిఆర్ఎఫ్ రీజనల్ సెక్రటరీగా గుత్తుల మురలీకృష్ణ.**


ఆదివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నందు వై జంక్షన్ ఆనం రోటరీ హాల్ నందు జరిగిన జర్నలిస్ట్ డెమొక్రటిక్ రైట్స్ పోరం(జెడిఆర్ఎఫ్) గోదావరి జిల్లాల సమావేశంలో జెడిఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు పూలతోట కృష్ణ జెడిఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా జెడిఆర్ఎఫ్ అధ్యక్షులుగా పెంకే శ్రీనివాసును, గోదావరి జిల్లాల రీజనల్ సెక్రటరీగా గుత్తుల మురలీకృష్ణను నియమించడం జరిగింది.ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడిఆర్ఎఫ్ ను బలోపేతం చేయుటకు అన్ని విధాల కృషి చేస్తామని జెడిఆర్ఎఫ్ ఎజెండాను విజయవంతం చేస్తామని, జర్నలిస్టు సమస్యలపై పోరాటానికి ముందుంటామని జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## పీఎంపీలకు మెదడు, వెన్నుపూస, నరాల పై అవగాహన




**నిడదవోలు,విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు, కొవ్వూరు మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు ఆదివారం నిడదవోలు ఆనంద్ ఇన్ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల అధ్యక్షులు పోతుల సత్య వర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తణుకు కు చెందిన గాయత్రి న్యూరో హాస్పిటల్ కు చెందిన వైద్యులు డాక్టర్ సతీష్ గుడ్ల హాజరై బ్రెయిన్ స్ట్రోక్ ను ఎలా గుర్తించాలో అవగాహన కల్పిస్తూ ఎవరైనా సడన్ గా బ్యాలెన్స్ తప్పినా,చూపులో తేడా కనిపించినా,ముఖంలో తేడాలు, చేయి పైకి లేపలేకపోవడం,మాటలు స్పష్టంగా పలుకలేక పోవడం వంటి లక్షణాలను గుర్తించి సకాలంలో హాస్పిటల్ కు తీసుకుని వెళ్లడం ద్వారా పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు.అధిక రక్తపోటు, మధుమేహం, అతిగా మద్యం తీసుకోవడం,ధూమపానం, అధిక కొలెస్ట్రాల్ వలన, వ్యాయామం లేకపోవడం,మానసిక ఒత్తిడి వలన బ్రెయిన్ స్ట్రోక్ కు గురవుతున్నారని తెలిపారు,అలాగే మెదడు కి వచ్చే టీబీ మెనంజైటీస్ గురించి,వెన్నుపూసకు సంబంధించిన ఇబ్బందులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,మండల కార్యదర్శి పాంద్రాకుల వీర వెంకట సత్యనారాయణ,కోశాధికారి పేరూరి ధాన శంకరం, సీహెచ్ సత్య నారాయణ మూర్తి, తోరం వీరు వెంకట్రావు గోవిందరావు, శ్రీనివాస్ ,కృష్ణారావు,సురేష్, సూర్యకుమారి, నైదాని పండు, సఖినేటిపల్లి సత్యనారాయణ, మల్లవరపు దాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల వీర్రాజుకు మాతృవియోగం.



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల వీర్రాజు మాతృమూర్తి శ్రీమతి ఈశ్వరమ్మ(98) ఆదివారం ఉదయం స్వర్గస్తులయ్యారు. ప్రముఖ పండ్ల వ్యాపారి కీర్తిశేషులు ఆకుల బాపిరాజు సతీమణి శ్రీమతి ఈశ్వరమ్మ. ఆమెకు ఆకుల వీర్రాజు ప్రధమ కుమారుడు కాగా గంగాధర్ రావు, కృష్ణార్జున రావు ముగ్గురు కుమారులు సంతానం. ఆమె భౌతిక కాయాన్ని దానవైపేట లోని వారి స్వగృహం వద్ద సందర్శనార్థం ఉంచారు. నగర ప్రముఖులు వైఎస్ఆర్సిపి సిజిసి సభ్యురాలు కొత్తపేట నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాజీ రుడ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, అనిల్ కుమార్, సి సి ఛానల్ ఎండి పంతం కొండలరావు,వెంకటేశ్వర జనరల్ మార్కెట్ చైర్మన్ నందిపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ఇసుకపల్లి శ్రీనివాస్, కెవిఎన్ బాబు, ఇన్నిసుపేట కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కోళ్ల అచ్యుతరామారావు మాజీ ఛాంబర్ అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్ ,లక్ష్మీనారాయణ జవ్వార్, కాంగ్రెస్ నాయకులు అంకం గోపి, రామినేడి మురళి , వైసిపి నాయకులు గొందేసి శ్రీనివాసరెడ్డి, ఆర్లపల్లి పురుషోత్తం, అయ్యల గోపి,జగన్నాథం వెంకటరెడ్డి, దేవలంక రాము,అడపా అనిల్ కుమార్, నామన వాసు, దొండపాటి సత్యం బాబు, తూర్పుగోదావరి టీటీ అసోసియేషన్ అధ్యక్షులు జెవివి అప్పారెడ్డి కే సత్యనారాయణ, వరద కిరణ్, చవాకుల రంగనాథ్, అల్లూరి శేషు నారాయణ, బూర్లగడ్డ సుబ్బారాయుడు , ఆకుల చక్రవర్తి, మంచాల బాబ్జి, వక్కపాటి మురళి, బోడపాటి సత్యనారాయణ, రాజమండ్రి అర్బన్ అండ్ రూరల్ వైఎస్ఆర్సిపి నాయకులు నాయకులు, లెమన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, నగర కాపు సంఘం సభ్యులు మరియు అనేకమంది నగర ప్రముఖులు ఆమె భౌతిక కాయాన్ని దర్శించి నివాళు లర్పించారు.

## కోరుట్లలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు

**జగిత్యాల:** కోరుట్లలో విషాదం చోటు చేసుకుంది. వినాయక విగ్రహాలు తరలిస్తుండగా ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనలో మృతులు బంటిసాయి,వినోద్‌లుగా గుర్తించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారి యజమాని అల్వాల వినోద్, బంటి సాయి అనే ఇద్దరు యువకులు కోరుట్ల పట్టణం శివారులోని వినాయక విగ్రహాల తయారు చేస్తున్నారు. అయితే, ఆదివారం షెడ్డులో ఉంచిన విగ్రహాలు తడిగా ఉండటంతో ఎండలో ఆరబెట్టేందుకు పక్కనే ఉన్న మరో షెడ్డుకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో కొండ్రికర్ల నుండి వచ్చే 133/11 కేవీ విద్యుత్ వైర్లకు 13అడుగుల వినాయక విగ్రహం తగిలింది. దీంతో ఆరు నుంచి తొమ్మిదిమందికి విద్యుత్ షాక్ తగిలింది.

# సంపాదకీయం

## సింధు జీవధార సమరాయుధమా

ఒక దేశం యుద్ధంలో ఉన్నప్పుడు ఆ దేశ ప్రజలు, నాయకులు శత్రుదేశానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రకటనలు చేస్తారు. అవి ఆచరణ సాధ్యంకాకున్నా సరే. కానీ, బాధ్యతాయుతమైన నాయకులు ఆ ప్రకటనలను పదేపదే పునరుద్ఘాటిస్తే దేశ ప్రయోజనాల దృష్ట్యా వాటిని నిశితంగా పరిశీలించవలసి ఉన్నది. సింధు నదీజలాల ఒప్పందం (ఇండస్ వాటర్ ట్రీటీ%-% ఐడబ్ల్యుటి) విషయంలో అటువంటి పరిస్థితే ఇప్పుడు భారత్‌కు తటస్థించింది. సింధు నదీజలాల ఒప్పందం గురించి రాజకీయవేత్తలు ఇప్పుడు ఏమి మాట్లాడుతున్నప్పటికీ అది కాల పరీక్షకు నిలిచింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య మూడు యుద్ధాలు జరిగినా వాటి ప్రభావం దాని అమలుపై పడలేదు. ఆ ఒప్పందాన్ని చారిత్రక తప్పిదంగా కొందరు ఘోషిస్తున్నారు. ఇది వివేకవంతమైన అభిప్రాయం కాదు. అంతకంటే మెరుగైన, ఉభయత్రా మేలైన ఒప్పందం ఇప్పుడు సాధ్యంకాదు. ఇరుగు పొరుగు దేశాలతో ఉమ్మడి నదీ పరీవాహక ప్రాంతాలున్న దేశం భారత్ మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా కనీసం 286 నదీ పరీవాహక ప్రాంతాలను ఒకటి కంటే ఎక్కువ దేశాలు కలిగి ఉన్నాయి. 150కి పైగా దేశాలు వివిధ నదీ పరీవాహక ప్రాంతాలను పంచుకుంటున్నాయి. రాజకీయ సరిహద్దులను అధిగమించే నదీ పరీవాహక ప్రాంతాలు ప్రపంచ భూ విస్తీరణంలో 42 శాతంగా ఉన్నాయి. ఈ పరీవాహక ప్రాంతాలలో 300 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ రివర్ బేసిన్‌ల నిర్వహణ, యాజమాన్యం వివిధ ఒప్పందాలకు అనుగుణంగా జరుగుతోంది. మన దేశం వివిధ నదీ పరీవాహక ప్రాతాలను డజన్‌కు పైగా దేశాలతో పంచుకుంటున్నది. ఆయా ప్రాంతాలకు భారత్ ఎగువ దేశంగాను, దిగువ దేశంగాను ఉన్నది. నదీజలాల పంపకానికి సంబంధించి అనేక అంతర్జాతీయ ఒప్పందాలు, మార్గదర్శక సూత్రాలు, చారిత్రక రివాజులు ఉన్నాయి. ప్రపంచ అగ్రరాజ్యంగా ప్రభవించాలని ఆకాంక్షిస్తున్న భారత్ వాటన్నిటినీ గౌరవించవలసి ఉన్నది. అది అనివార్యం. నీరు, ప్రాదేశిక హక్కులు ఉన్న భూమి కాదు. నది సదా దిగువకే ప్రవహిస్తుంది. వివిధ చట్టాల ప్రకారం నీటి నిర్వహణ, యాజమాన్యం ఉంటుంది. ఇది ఎవరూ కొట్టివేయలేని సత్యం. నదీ పరివాహక ప్రాంతాలకు సంబంధించిన ఒప్పందాలలో సింధు నదీజలాల ఒప్పందం (ఐడబ్ల్యుటి) కొంతమేరకు భిన్నమైనది. 1947లో దేశ విభజన కాలం నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య అపరిష్కృతంగా ఉన్న వివాదాన్ని సింధు ఒప్పందం ఒక కొలిక్కి తీసుకువచ్చింది. ప్రపంచవ్యాప్తంగా చాలా నదీ పరీవాహక ప్రాంతాల ఒప్పందాలు నదీజలాల పంపకానికి సంబంధించినవి కాగా ఐడబ్ల్యుటి నదుల విభజనకు సంబంధించినది. ఈ ఒప్పందం సమకూర్చిన ఏర్పాటును భారత్ స్వయంగా కోరుకున్నదే. ఇటువంటి ఏర్పాటుకు భారత్ 1954లో సానుకూలత చూపగా పాకిస్థాన్ దాన్ని అంగీకరించేందుకు చాలా సంవత్సరాలు తీసుకున్నది. ఐడబ్ల్యుటి కింద సింధు నదీ వ్యవస్థను పశ్చిమ, తూర్పు నదులుగా విభజించారు. పశ్చిమ నదులు అయిన జీలమ్, చీనాబ్, ఇండస్‌ను పాకిస్థాన్‌కు కేటాయించారు. తన భూభాగాల గుండా ప్రవహించే ఈ నదుల నీటిని భారత్ చాలా పరిమితంగా మాత్రమే వినియోగించుకోవలసి ఉన్నది. ఆ నదులలో మొత్తం ప్రవాహ పరిమాణంలో ఎటువంటి తేడా సంభవించకుండా ఉండేలా మాత్రమే వినియోగించుకోవాలి. ఈ ప్రకారం ఆ మూడు పశ్చిమ నదులపై భారత్ ఎటువంటి ఆనకట్టలు నిర్మించకూడదు. తూర్పు నదులు అయిన రావి, బియాస్, సట్లేజ్‌లను భారత్‌కు కేటాయించారు. ఈ మూడు నదులు పాకిస్థాన్‌లోకి ప్రవేశించేంతవరకు వాటిపై పూర్తి నియంత్రణ భారత్‌కు ఉంటుంది. ఈ నదులలోని ప్రతి చుక్క నీటిని భారత్ వినియోగించుకోవచ్చు. పాకిస్థాన్‌కు ఏ మాత్రం నీరు ప్రవహించకుండా చేసేందుకు కూడా భారత్‌కు హక్కులు ఉన్నాయి. పాకిస్థాన్‌కు ఆ నదులు ప్రవహించకుండా భారత్ అడ్డుకున్నా అది ఐడబ్ల్యుటి ఉల్లంఘన కిందకు రాదు. సింధు నదీపరివాహక ప్రాంతం నాలుగుదేశాల%-% పాకిస్థాన్, భారత్, చైనా, అఫ్ఘానిస్తాన్%-%లో 1.14 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నది. సింధు ఆయకట్టులో నివసిస్తున్న మొత్తం జనాభా 2025లో 320మిలియన్లు. 2050 సంవత్సరం నాటికి ఈ జనాభా 380 మిలియన్లకు పెరగవచ్చని అంచనా. ఈ జనాభాలో 110 మిలియన్ (35శాతం) భారత్‌లో ఉండగా 195 మిలియన్ (61శాతం) పాకిస్థాన్‌లో ఉన్నారు. మిగతా 4శాతం మంది అఫ్ఘానిస్తాన్‌లో ఉన్నారు. చైనా పరిధిలో ఉన్న జనాభా సంఖ్య ఉపేక్షింపదగినది. పాకిస్థాన్ జనాభాలో 80 శాతం మంది, భారత్ జనాభాలో 8 శాతం మంది సింధు నదీపరివాహక ప్రాంతంలోనే నివసిస్తున్నారు. సింధు బేసిన్‌లో లభ్యమయ్యే మొత్తం ఉపరిత జలాల పరిమాణం 239 బిలియన్ క్యూబిక్ మీటర్లు (బిసిఎమ్). ఇందులో తూర్పు నదుల నుంచి ప్రవహించేది 73.3 బిసిఎమ్‌లు. ఈ జలాలపై భారత్‌కు సంపూర్ణ హక్కులు ఉన్నాయి. వివిధ ప్రాకృతిక కారణాల వల్ల భారత్ ఈ జలాలను పూర్తిగా వినియోగించుకోలేకపోతోంది. కేవలం 46 బిసిఎమ్‌లను మాత్రమే వినియోగించుకోగలుగుతుంది. భారత్ తన అవసరాలకు తగ్గట్టుగా ఈ నీటిని వినియోగించుకోవచ్చు. అయితే కేవలం 16.3 బిసిఎమ్‌లను మాత్రమే నిల్వచేసుకోగల సామర్థ్యం మాత్రమే కలిగి ఉంది. మిగతా జలాలు పాకిస్థాన్‌లోకి ప్రవహిస్తున్నాయి. వాటిని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉన్నది. అయితే వాటిని నిల్వ చేసుకునే సామర్థ్యం భారత్‌కు లేదు. పాకిస్థాన్‌కు కేటాయించిన పశ్చిమ నదుల నుంచి లభ్యమయ్యే సగటు నీటి సామర్థ్యం 165 బిసిఎమ్. ఐడబ్ల్యుటి ప్రకారం వాటిని సంపూర్ణంగా వినియోగించుకునే హక్కు పాకిస్థాన్‌కు ఉన్నది. తన భూభాగాల గుండా ప్రవహించే ఈ పశ్చిమ నదుల నీటిని మళ్లించేందుకుగానీ, నిల్వచేసుకునేందుకుగానీ భారత్‌కు హక్కు లేదు. ఐడబ్ల్యుటి ఇప్పటికే అంతర్జాతీయ అంశమయింది. పాకిస్థాన్ దాన్ని తన ప్రచారానికి, ఉగ్రవాదంపై చర్చను దారి మళ్లించేందుకు పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటుంది. సాయుధ సంఘర్షణ కాలంలో నదీజలాల పరిరక్షణ విషయమై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నిర్వహించిన ఒక సమావేశంలో భారత రాయబారి మాట్లాడుతూ సింధునది ఎగువ ప్రాంత దేశంగా భారత్ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వస్తోందని పునరుద్ఘాటిస్తూ ఐడబ్ల్యుటి పీఠిక ప్రస్తావించిన 'సుహృద్భావ, స్నేహ స్ఫూర్తిని పాకిస్థానే ఉల్లంఘించిందని విమర్శించారు. ఉగ్రవాదులు తుల్‌బుల్ నేవిగేషన్ ప్రాజెక్ట్‌పై కూడా దాడి చేశారని ఆయన పేర్కొన్నారు. పాక్ ప్రేరేపిస్తున్న ఉగ్రవాదుల వల్ల ఆ ప్రాజెక్ట్ భద్రతకు, ప్రజల ప్రాణాలకు రక్షణ కొరవడుతోందని భారత రాయబారి అన్నారు. అదే సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి సైమా సలీమ్ మాట్లాడుతూ పాకిస్థాన్‌లో 24కోట్ల ప్రజలకు ప్రాణరక్షకంగా ఉన్న సింధుజలాల ప్రవాహానికి భారత్ అవరోధాలు కల్పిస్తోందని అంటూ, 'నీరే ప్రాణం. అది సమరాయుధం కానేకాదు' అని వ్యాఖ్యానించారు. చెప్పవచ్చినదేమిటంటే ఐడబ్ల్యుటి భవిష్యత్తును న్యూఢిల్లీలో నిర్ణయించేందుకు ఆస్కారం లేనేలేదు. అంతర్జాతీయ వేదికలలోను లేదా అంతర్జాతీయ న్యాయస్థానంలో దానిపై విస్తృత చర్చల ద్వారా అది నిర్ణయమవుతుందనేది స్పష్టం. సింధు వివాదానికి ఇటువంటి పరిష్కారం కోసమే పాకిస్థాన్ సకల ప్రయత్నాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రఘాతుకానికి మొదటి ప్రతిస్పందనగా సింధు నదీజలాల ఒప్పందం అమలును నిలిపివేస్తామని భారత్ ప్రకటించింది. 2016లో కూడా భారత్ ఇటువంటి హెచ్చరికే చేసింది. అయితే అప్పుడుగానీ, ఆ తరువాత గానీ ఏమీ జరగలేదు. తమ పోరాటం ఉగ్రవాదుల నిర్మూలనకేనని భారత్ పదేపదే చెప్పుతుండగా ఐడబ్ల్యుటి అమలును నిలిపివేయడం తమ ప్రజలను అకారణంగా శిక్షించడమేనని పాకిస్థాన్ ఆక్రోశిస్తోంది. ఆపరేషన్ సిందూర్ పూర్వాపరాలను ప్రపంచ దేశాల నాయకులకు వివరించేందుకు మోదీ సర్కార్ పంపించిన భారత పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలు ఐడబ్ల్యుటి అమలు నిలిపివేత విషయంలో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో ఇబ్బందుల నెదుర్కొన్నాయి. అంతర్జాతీయ పర్యవసానాలను ఉపేక్షించి పాకిస్థాన్‌కు ప్రవహించే సింధు జలాలను నిలిపివేసేందుకు భారత్ దృఢంగా నిర్ణయించుకుందనే అనుకుందాం. ఆ నిర్ణయాన్ని అమలుపరచడం సాధ్యమవుతుందా? సింధునదిపై భారత ప్రభుత్వ నివేదిక ఒకటి ఇండస్ బేసినులో సగటు నీటి లభ్యత 73 బిసిఎమ్ (బిలియన్ క్యూబిక్ మీటర్లు) పేర్కొంది. ఉపయోగించుకోగల మొత్తం ఉపరితల జలాల లభ్యత 46 బిసిఎమ్ అని, ప్రస్తుత 'లైవ్ స్టోరేజి కెపాసిటీ' 16.3 బిసిఎమ్ అని ఆ నివేదిక పేర్కొంది.

# మట్టిని మట్టుపెడుతున్న మందు



పుడమి గర్భంలోని జీవాన్ని హరిస్తున్నది కలుపు కాదు, కలుపును చంపేందుకు మానవులు చేస్తున్న చర్యలే. దానికి మూలకారణం గ్లైఫోసేట్' అనే నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్. ఇది వాడిన భూమిలో జీవమనేదే మిగలదు. ఈ రసాయనం పడిన చోట మట్టి శ్వాస కూడా తీసుకోలేదు. పంటల మీద పడితే మాడిపోతాయి. ఆ మందు వాడిన గడ్డిని తినే మూగజీవాలు సైతం చనిపోతాయి. రైతులు తీవ్ర అనారోగ్యాల బారినపడతారు. భూమిలో జీవానికి, భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారిన ఈ గడ్డి మందును చాలా దేశాలు నిషేధించాయి. కానీ, మన దేశంలో మాత్రం యథేచ్ఛగా క్రయవిక్రయాలు జరుగుతుండటం శోచనీయం.అమెరికాలోని ఒక ప్రముఖ కంపెనీ 1970లో మొదటిసారిగా గ్లైఫోసేట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇది మొక్కల్లోని ఒక ముఖ్యమైన ఎంజైమ్‌ను నిరోధించి, మొక్కల ఎదుగుదలను అడ్డగిస్తుంది. దీన్ని ప్రధానంగా కలుపు నివారణ కోసం వాడుతున్నప్పటికీ, ఇది పంటలు, మట్టిలోని ఇతర జీవులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. కూలీల ఖర్చులను తగ్గించేందుకు రైతులు గ్లైఫోసేట్‌ను విస్తృతంగా వాడుతున్నారు. కలుపును నివారిస్తున్నట్టు అన్నదాతలు భావిస్తున్నారు. కానీ, దీర్ఘకాలంలో భూసారం తగ్గిపోయి దిగుబడి పడిపోతుంది. అంతేకాదు, కర్షకులు కూడా రోగాల బారినపడి అనవసర ఖర్చుల భారం మోయాల్సి వస్తుంది. గ్లైఫోసేట్ పిచికారి మూలంగా నెలకు సగటున 12 మంది రైతులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్టు 2023లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఒక అధ్యయనంలో తేలింది. ఎయిమ్స్ నివేదిక ప్రకారం.. గ్లైఫోసేట్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భస్థ శిశువుల వృద్ధిలో లోపాలు 18 శాతం వరకు పెరిగాయి. గ్లైఫోసేట్ వల్ల మట్టిలోని ఫంగై, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు నశించి హ్యూమస్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఇది కార్బన్ నిల్వల తగ్గుదలకు దారితీసి, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాన్ని పెంచుతుంది. తద్వారా వాతావరణ మార్పులకు ఇది పరోక్షంగా కారకమవుతుంది. దీని వాడకం గణనీయంగా పెరగడం వల్ల వాతావరణంపై దుష్ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఐరాస ఐపీపీసీ-2022 నివేదిక స్పష్టం చేసింది. జర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో ఈ రసాయనంపై నిషేధం కొనసాగుతున్నది. 2018లో అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈ రసాయనాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీపై ఓ రైతు కేసు వేశాడు. దుష్ప్రభావాలు ఉన్నట్టు రుజువు కావడంతో సదరు రైతుకు 289 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాల్సి వచ్చింది. అమెరికాలో ఈ కంపెనీపై ఇప్పటివరకు ఇలాంటి కేసులు లక్షకు పైగా దాఖలయ్యాయి. ఆహార పదార్థాల్లో గ్లైఫోసేట్ అవశేషాలు ఎక్కువవుతున్నాయని కెనడాలో హెచ్చరికలు జారీ అయ్యాయి. 2022 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం దీనిపై పాక్షిక నిషేధం విధించింది. కానీ, అది నామమాత్రమే. రసాయన కంపెనీల ప్రలోభాలకు లోనై పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు దీని వినియోగాన్ని ప్రోత్సహిస్తుండటం విషాదం. ఏపీ, తెలంగాణల్లో గతంలో 60 రోజులపాటు తాత్కాలికంగా నిషేధించారు. కానీ, ప్రస్తుతం ఇది మార్కెట్లలో విచ్చలవిడిగా లభిస్తున్నది. తమకు అధికారం లేకపోయినా కేరళ, సిక్కిం లాంటి రాష్ట్రాలు రాజకీయ సంకల్పంతో శాశ్వత నిషేధాన్ని అమలు చేస్తున్నాయి. కానీ, ఏపీ, తెలంగాణల్లో మాత్రం ఆ సంకల్పం కొరవడింది. ఈ రసాయనాన్ని వినియోగిస్తున్న రైతులు ఆర్థికంగా, శారీరకంగా చితికిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ, పరిశోధన సంస్థలు తమ బాధ్యతను మరిచి కార్పొరేట్ కంపెనీల ప్రలోభాలకు తలొగ్గడంతో అన్నదాతల జీవితాలు ఆవిరైపోతున్నాయి. ఇప్పటికైనా గ్లైఫోసేట్‌పై శాశ్వత నిషేధం విధించాలి. జీవ, సేంద్రియ కలుపు నివారణ పద్ధతులను అభివృద్ధి చేయాలి. రైతులకు అవగాహన కల్పించాలి. రైతు శ్వాస ఆగకూడదంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్తు పంటల భద్రత కోసం ట్గ్లైఫోసేట్‌కు శాశ్వతంగా చరమగీతం పాడాలి. ఒక్క రైతే కాదు, మట్టి, ఒక తరం, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. దీన్ని మౌనంగా చూస్తూ ఉంటే మనం కూడా మట్టి గొంతు పిసికినవాళ్లమవుతాం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు జీవరక్షణ యజ్ఞాన్ని ప్రారంభించాలి.

# తూర్పు ఆఫ్రికాలో ఇనుపపాము




తూర్పు ఆఫ్రికాలోని ప్రాంతాలను అనుసంధానించడానికి, కెన్యా నుంచి ఉగాండా వరకూ రైలు మార్గాన్ని నిర్మించాలని బ్రిటిష్ సామ్రాజ్య పాలకులు నిర్ణయించారు. చౌక శ్రమశక్తికి వెసులుబాటు కల్పించిన బానిసత్వ వ్యవస్థ అప్పటికే రద్దయ్యింది. దీంతో రైలు మార్గాన్ని నిర్మించడానికి కాంట్రాక్ట్ ప్రాతిపాదికన, తక్కువ ధరలో ఒప్పంద కార్మికులను భారతదేశం నుంచి తెచ్చుకోవచ్చు అనుకున్నారు తూర్పు ఆఫ్రికా వలస పాలకులు. దానికోసం 'ఇంపీరియల్ బ్రిటిష్ ఈస్ట్ ఆఫ్రికా కంపెనీ'ని 1888లో స్థాపించి, 1896లో మొంబాసా నుంచి విక్టోరియా సరస్సు దాకా రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అవసరమైన కార్మికులు, సహాయక అధికారులను నియమించడానికి బాధ్యత వహించే ఒక ఏజెంట్‌ను కరాచీలో నియమించారు. ప్రధాన నియామక కేంద్రమైన లాహోర్‌లో ఒక బ్రాంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశంలో రైల్వే నిర్మాణాన్ని ప్రారంభించిన దాదాపు 40 సంవత్సరాల తరువాతనే, తూర్పు ఆఫ్రికాలో రైళ్ల నిర్మాణ ఆలోచన మొదలయింది. భారతదేశంలో అటువంటి నిర్మాణ పనుల్లో పనిచేసిన కార్మికుల మీద బ్రిటిష్ వారి దృష్టి పడింది. ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం, జీతం, ఉచితంగా తిరుగు ప్రయాణం లాంటి జనాకర్షక హామీలతో, పంజాబ్‌లోని గ్రామాల నుంచి కేవలం మగ, యువకార్మికులను సమీకరించగలిగారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి చెందిన ప్రత్యేక చార్టర్డ్ స్టీమర్లలో వారినందరినీ కరాచీకి పంపారు. అక్కడి నుంచి మొంబాసాకు దాదాపు 3వేల మైళ్లు, తొమ్మిది రోజుల ప్రయాణం. 1896 జనవరి 24న మొంబాసాలో 350 మంది పంజాబీల మొదటి జట్టుతో ఒప్పంద కార్మిక వ్యవస్థ అక్కడ ప్రారంభమైంది. 7,500 మంది నైపుణ్యం ఉన్న కార్మికులు, 20 వేల మంది నైపుణ్యం లేని కార్మికులు భారతదేశం నుంచి వెళ్లారు. మొత్తం మీద, రైల్వే నిర్మాణంలో 32 వేల మంది భారతీయులు ఉపాధి పొందారు. 1898లో రైల్వే నిర్మాణం 100 మైళ్ల దూరం వరకూ సాగింది. తీరం నుంచి 326 కి.మీ దూరంలో ఉన్న నైరోబీకి మే 1899లో చేరుకుంది. ఆ తరువాత అక్కడ అది కీలకమైన ఓడరేవు అయింది. అయితే 200 మైళ్ల ప్రయాణం తరువాత, రైల్వే నిర్మాణంలో అత్యంత భయంకరమైన అధ్యాయాలలో ఒకటి 1898లో త్సావో నది మీద వంతెన నిర్మాణ సమయంలో జరిగింది. నరమాంస భక్షక మగ సింహాల జత, కార్మికుల శిబిరాలకు చేరి, రాత్రిపూట గుడారాలలో నిద్రిస్తున్న కార్మికులను బయటకు లాగి భక్షించేవి. పది నెలల పాటు కొనసాగిన ఆ దాడిలో వందమందికి పైగా మరణించారు. వందలాది మంది కార్మికులు త్సావో నుంచి పారిపోవడంతో రైల్వే నిర్మాణం దాదాపు ఆగిపోయింది. ఆ సింహాలు కొంతకాలం తర్వాత, పనిలో ఉన్న పురుషులను వెంబడించడంలో నిపుణులయ్యాయి. సింహాలు అనుసరించిన పద్ధతులు అసాధారణమైనవి కావడంతో, ఆ రెండు మగ సింహాలూ కచ్చితంగా సింహాల శరీరంలోకి ప్రవేశించిన దెయ్యాలని భారతీయ కార్మికులు నమ్మడం మొదలుపెట్టారు. సింహాలను అంతం చేసే పని రైల్వే నిర్మాణాన్ని పర్యవేక్షించే ఇంజనీర్, లెఫ్టినెంట్ కల్నల్ జాన్ ప్యాటర్సన్ మీద పడింది. వారాల తరబడి నిరంతరాయంగా వెంబడించిన తర్వాత, ప్యాటర్సన్ ప్రాణాలకు తెగించి సింహాలను అంతం చేయగలిగాడు. వీటి నిర్మూలన ఆ రైల్వే చరిత్రలో ఒక భయంకరమైన అధ్యాయానికి ముగింపు పలికింది. 'దెయ్యం' 'చీకటి' అనే మారుపేరుతో వాటిని చెప్పుకునేవారు. రైలు నైరోబీ రైల్వే రిఫ్ట్ వ్యాలీ వైపు మళ్లిన తర్వాత ఆ ప్రాంతం మరీ ప్రమాదకరంగా మారింది. నిర్మాణం త్సావో నదికి చేరుకోకముందే, రైల్వే కార్మికుల మీద అక్కడి మాసాయి తెగ భయంకరంగా దాడి చేసింది. దానికి కారణం గతంలో (నవంబర్ 1895) ఇద్దరు మాసాయి గిరిజన బాలికల మీద అత్యాచారం జరగడమే. దానికి ప్రతిక్రియగా, మాసాయి తెగ దాదాపు ఆరు వందల మందికి పైగా రైల్వే కార్మికులను హతమార్చింది. మరొక ముఖ్యమైన ప్రతిబంధకం... అక్కడి సెత్సే దోమల కాటు. ఇవి కార్మికులలో నిద్ర జబ్బును సృష్టించేవి. క్లిష్టమైన భూభాగం కారణంగా చాలామంది మలేరియా, నల్ల జ్వరంతో మరణించారు. అనేక మరణాలకు అక్కడ ఏ వైద్య సదుపాయాలూ లేవు. పేలుడు పదార్థాలతో పని చేయడం వల్ల, వడదెబ్బల వల్ల, సొరంగాల తవ్వకాలలో కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. విక్టోరియా సరస్సుకి దగ్గరగా రైలు మార్గం విస్తరించడంతో నిర్మాణ పనుల్లో ఆటంకాలు మరింత పెరిగాయి. కార్మికుల పరిస్థితి మరింత దిగజారింది. అయినా భారతీయ ఒప్పంద కార్మికుల అకుంఠిత కృషి కారణంగా రైల్వే అథారిటీ ఆరేడు సంవత్సరాల వ్యవధిలోనే నిర్మాణాన్ని పూర్తి చేయగలిగింది. 1899లో తీరం నుంచి నైరోబీ వరకు, 1900 నాటికి నకురు ప్రాంతం వరకూ రైల్వే పనులు పూర్తయి, 1901లో విక్టోరియా సరస్సు తీరంలో కిసుము ప్రాంతానికి రైల్వే అథారిటీ చేరుకుంది. మొంబాసా నుంచి కిసుము దాదాపు 560 మైళ్ల దూరంలో ఉంది. కిసుముకు చేరుకునే నాటికి దాదాపు 2,500 మంది మరణించారు. 1903 నాటికి విక్టోరియా సరస్సు వరకు రైలు మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేశారు. పూర్తిగా స్థానిక కార్మికులపై ఆధారపడి ఉంటే రైల్వే నిర్మాణం కనీసం ఇరవై సంవత్సరాలు పట్టేదని బ్రిటిష్ అధికారులే భావించారు. ఆ ప్రశంస, కీర్తి అక్కడి ఒప్పంద భారతీయ కార్మికులకే చెందుతాయి. రైల్వేను నిర్మించడానికి మొత్తం 31,983 మంది భారతీయ కార్మికులు పని చేశారు. 6,454 మంది వ్యక్తులు ట్రాక్‌లు వేయడం మూలంగా అశక్తులయారు. రైల్వే నిర్మాణం పూర్తయిన తర్వాత 6,724 మందిని వారి సంరక్షిత రాజ్యంలో పని చేసేందుకు తీసుకున్నారు. వీరిలో 2,000 మందిని మాత్రమే రైల్వే శాఖల్లో నియమించుకున్నారు. ఆఫ్రికా సమాజానికి ఆ రైల్వే అనేక విధాలుగా ఉపయోగపడింది. భారతీయ ఒప్పంద కార్మికులు పోషించిన పాత్రతో తరువాత ఆఫ్రికా సమాజంలో అనేక మార్పులొచ్చాయి. రైల్వే నిర్మాణానికి ప్రారంభ ఖర్చు 50 లక్షల డాలర్లుగా నిర్ణయించబడినా, దాని నిర్మాణానికి బ్రిటిష్ వారికి 90 లక్షల డాలర్ల వరకూ ఖర్చయింది. అది పార్లమెంటులోను, మీడియాలోను తీవ్ర ఆగ్రహాన్ని సృష్టించింది. నిర్మాణం ప్రారంభించకముందే, ఈ ఆలోచనను వ్యతిరేకించినవారు చాలా మంది ఉన్నారు. వీరిలో ఒకరైన హెన్రీ లాబౌచెర్ కామన్స్ సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జ్ కర్జన్‌ను ఇలా ఆక్షేపించాడు: 'దీనికి ఎంత ఖర్చవుతుందో ఏ పదాలూ చెప్పలేవు/ దాని లక్ష్యం ఏమిటో ఏ మెదడూ ఊహించలేదు/ అది ఎక్కడి నుంచి మొదలవుతుందో ఎవరూ కనిపెట్టలేరు/ అది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు... స్పష్టంగా అది ఒక ఉన్మాద లైను తప్ప మరొకటి కాదు' అని. ఉగాండా రైల్వేను లూనాటిక్ (ఉన్మాద/పిచ్చి) అనే పదంతో పేర్కొనడం అదే మొదటిసారి. 'లూనాటిక్ ఎక్స్‌ప్రెస్' అనే పదాన్ని చార్లెస్ మిల్లర్ 1971లో తన పుస్తకం 'ది లూనాటిక్ ఎక్స్‌ప్రెస్: యాన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇన్ ఇంపీరియలిజం'లో ఉపయోగించాడు. అయితే కొంతమంది స్థానికులు ఆ ఎక్స్‌ప్రెస్‌ను 'ఇనుప పాము' అని పిలుచుకున్నారు. దానికి కారణం%-% ఇప్పుడు కెన్యాగా పిలువబడే ప్రదేశంలో యూరోపియన్లు అడుగుపెట్టడానికి వంద సంవత్సరాల క్రితమే, కిమ్నియోల్ అనే గిరిజన ప్రవక్త గడ్డి మైదానాల గుండా జారిపోయే ఒక క్రూరమైన 'ఇనుప పాము' గురించి మాట్లాడాడు. 'అది పశువులను మింగేస్తుందని, వారి భూములను దోచుకుంటుందని, దారిలో విధ్వంసం సృష్టిస్తుందని, ఆ మృగం, ఇంతకు ముందెన్నడూ చూడని ఒక రకమైన విదేశీయుడిని తీసుకువస్తుందని, ఒక రోజు వారి భూమిని పరిపాలించే వింతైన ఎర్రటి జుట్టు గల వ్యక్తిని తీసుకొస్తుందని' అతను చెప్పాడు. అతను చేసిన ప్రవచనం ఒక విషయాన్ని స్పష్టపరిచింది%-% అక్కడి ప్రజలకు కష్టాలు రాబోతున్నాయని! కిమ్నియోల్ ప్రవచనాలు నిజమని తేలినప్పటికీ 'ఇనుప పాము' ఆ ప్రజల జీవితాలను ఆయన కూడా ఊహించలేని విధంగా మార్చింది. ఆశ్చర్యంగా బ్రిటిష్ పత్రికలు సైతం దానిని 'ఇనుప పాము' అనే అన్నాయి, ఎందుకంటే దాని నిర్మాణ సమయంలో అపారమైన సంపద వృథా అయింది. ఆ ప్రాంతంలో నివసించిన తెగలు రైల్వే నిర్మాణాన్ని ప్రతిఘటించాయి. ఈ రైలు మార్గం ఉగాండా, కెన్యా అంతర్భాగాలను, కెన్యాలోని హిందూ మహాసముద్ర నౌకాశ్రయాన్ని మొంబాసాతో అనుసంధానించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో తూర్పు ఆఫ్రికాలో జర్మనీని ఓడించడానికి బ్రిటిష్ వారికి సహాయపడి, ఇతర వలస రాజ్యాలతో కమ్యూనికేషన్ కొనసాగించడానికి చాలా ముఖ్యమైనదిగా మారింది. రైల్వే రాకముందు నైరోబీ జనావాసాలు లేని చిత్తడినేల. నేడు నైరోబీ కెన్యాలో ముప్పై లక్షలకు పైగా జనాభా ఉన్న అతిపెద్ద నగరం. నిద్రాణస్థితిలో ఉన్న తీరప్రాంతం మొంబాసా అనంతరం పట్టణమై, ఆధునిక ఓడరేవుగా రూపాంతరం చెందింది. కెన్యాతో పోలిస్తే ఉగాండాకు ఇప్పుడు వ్యవసాయం నుంచి సమృద్ధిగా రాబడి వస్తోంది. 1938 నాటికి, పత్తి సాగు ఒక్కటే 30 లక్షల ఎకరాల భూమిని ఆక్రమించింది. 1900%-%04 సంవత్సరాల మధ్య బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా కమిషనర్‌గా ఉన్న చార్లెస్ ఎలియట్ వీటన్నింటినీ గమనించి ఇలా వ్యాఖ్యానించాడు: 'ఒక దేశం రైల్వేను సృష్టించడం అసాధారణం కాదు, కానీ రైల్వేనే ఒక దేశాన్ని సృష్టించడం అసాధారణం.'



# త్రాగునీరు సమస్యకు తక్షణమే మరమ్మత్తులు

బిఏడు గ్రామాలకు సాయంత్రానికి త్రాగునీరు.
బివైసీపీ నిర్లక్ష్యమే త్రాగునీటికి కష్టాలు.


**కోరుకొండ (విశ్వం వాయస్ న్యూస్)** మండలంలోని పశ్చిమ గోనగూడెం కోనేరు వద్ద సత్యసాయి డ్రింకింగ్ వాటర్ పైప్లైన్ పగిలి ఏడు గ్రామాల ప్రజలు గత వారం రోజుల నుండి త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం త్రాగునీటి సమస్యను తెలుసుకున్న రాజానగరం శాసనసభ్యులు బత్తుల హుటాహుటీన గోనగూడెం కోనేరు వద్దకు చేరుకుని, దట్టమైన ముళ్ల కంపలను సైతం లెక్క చేయకుండా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు యుద్ధ ప్రాతిపదిక మరమ్మత్తులు చేపట్టి,ఈరోజు సాయంకాలానికి ఏడు గ్రామాలకు మంచినీరు అందజేయాలని హుక్కుం జారీ చేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ మండలంలో ఏడు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నా దృష్టికి వచ్చింది,దీంతో యుద్ధ ప్రాతిపదిక మీద సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు.గత వైసీపీ విధ్వంశ పాలనలో సత్య సాయిబాబా వాటర్ స్కీం ను నిర్లక్ష్యం చేసి, కనీస మరమ్మత్తులు చేయకుండా వదిలేసారన్నారు.రాబోయే 25 సంవత్సరాల వరకు త్రాగునీటి సమస్య అనేది లేకుండా పక్క ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలోనే వాటిని చేపట్టి తాగునీటి సమస్యకు స్వస్తి పలుకుతా మన్నారు.ఈ సమస్య ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి



తీసుకు వెళ్ళామని,జల జీవం మిషన్ ద్వారా నియోజకవర్గానికి 861కోట్ల రూపాయలతో ఒక ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. దీంతో నియోజకవర్గానికి మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కారం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్, కుచ్చు చల్లారావు, కొయ్యే సామ్యూల్, బొమ్ముల గంగరాజు, తెలగంశెట్టి శ్రీనివాస్, జాజుల రాము ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ ఉద్యమాలు వల్లే తల్లికి వందనం

పథకం పేరు మారిన ఆద్యసీలుడిని మరువని ప్రజనీకం...
ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** వైసీపీ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు చేయడం వల్లే తల్లికి వందనం పథకం ఇప్పటికైనా అమలైందని మండపేట నియోజకవర్గ ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు తెలిపారు. వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద కుటుంబీకుల ఆర్థిక పరిస్థితుల వల్ల పిల్లలు చదువులు మానేశారు అనే కారణం ఎట్టి పరిస్థితిలోను రాకూడదు అని గత వైసీపీ ప్రభుత్వంలో వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకాన్ని పేరు మార్చి తల్లికి వందనం అనే పేరు మీద ఇస్తానని ఎన్నికల ముందు చెప్పిన హామీని అమలు చేసే విధంగా వైసీపీ ఉద్యమాలు చేయడం వల్ల ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజల పక్షాన వైఎస్ఆర్సీపీ నిలబడి ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తుందని వెంకన్నబాబు తెలిపారు.

## గత వైసిపి వాసనలు వదిలించుకోండి- బత్తుల.

– వ్యవసాయ,వైద్య అధికారులపై తీవ్ర ఆగ్రహం.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం పూర్తి అయిన మండలంలో కొద్దిమంది అధికారులకు వైసీపీ వాసన పోలేదని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బత్తుల పశ్చిమ గోనగూడెం గ్రామాన్ని సందర్శించినప్పుడు వైయస్సార్ క్లినిక్, రైతు భరోసా భవనాలపై ఉన్న జగన్మోహన్ రెడ్డి ఫోటో, గత ప్రభుత్వ పథకాలపేర్లను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి గత ప్రభుత్వ వాసనలు మీకు ఇంకా పోలేదా? ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పథకాలపేర్లు రద్దు చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం జీవో చేసిన, వాటిని ఎందుకు తొలగించలేదని ప్రాథమిక వైద్యాధికారి జ్ఞాన చంద్ర, వ్యవసాయశాఖ ఏడిఏ మల్లికార్జున రావు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.48 గంటలలో ఆ పథకాల పేర్లు తొలగించి, కొత్త ప్రభుత్వ పథకాల పేర్లను వ్రాయించాలని ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ పథకాలు పేర్లు కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## సీసీ రోడ్డు,డ్రైయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కొత్తపేట ఆత్రేయపురం జూన్15. విశ్వం వాయిస్** న్యూస్.ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలో రూ.6.75 లక్షలతో అంగర త్రిమూర్తులు ఇంటి నుంచి అంగర రాంబాబు ఇంటి వరకు, కొల్లి వెంకట్రావు ఇంటి నుంచి కొల్లి ఇజ్రాయిల్ ఇంటి వరకు నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ పనులు ప్రారంభ నిమిత్తం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భూమి పూజ నిర్వహించారు.అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**కొత్తపేట ఆత్రేయపురం జూన్15. విశ్వం వాయిస్ న్యూస్** .డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిలా మహేష్ కుమార్ సతీసమేతంగా శ్రీ వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన స్వామివారి చిత్రపడాన్ని బహుకరించిన డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు.

## మండపేట రూరల్ ఎస్ ఐ గా కిషోర్...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట రూరల్ ఎస్సైగా వి కిషోర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన కాకినాడ టూ టౌన్ నుండి మండపేట రూరల్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడారు. మండలం లో శాంతి భద్రత లు పరిరక్షణ కు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో సమస్యలు గుర్తించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


## కపిలేశ్వరపురంలో కథాకళి చిత్రం సన్నివేశాల చిత్రీకరణ...

కెమెరా స్విచ్ ఆన్ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**కపిలేశ్వరపురం మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మన్యత ప్రొడక్షన్ బేనర్ లో కలిదిండి రవికిరణ్ ప్రొడ్యూసర్ గా ప్రసన్న కుమార్ నాని డైరెక్ట్ చేస్తున్న కథాకళి మూవీ చిత్రీకరణను ఆదివారం కపిలేశ్వరపురం లో ఆరంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మూవీ చిత్రీకరణను ప్రారంభించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఈ చిత్రం ఘన విజయం సాధించి, ఈ చిత్రం లో పాత్రదారులు అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, సర్పంచ్ సాక శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఎంపిపి నెక్కంటి రాంజి, గుండు తాతరాజు, శెట్టి రవి, తదితర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్



**అమలాపురం , జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** ఈ నెల 16వ తేది సోమ వారం ఉదయం 10 గంటల నుండి స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ ద్వారా తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చున న్నారు. ఏవైనా సందేహా లు ఉన్నట్లయితే అడగ వచ్చునన్నారు కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చు నన్నారు అర్జీదారుల వద్ద నుండి వినతులను స్వీకరించి వారి యొక్క సమస్యలను ప్రజా సమ స్యల పరిష్కార వేదిక యందు నమోదు చేస్తూ వారి సమస్యలకు పరిష్కారం తెలుపబడు నని, ప్రజా సౌకర్యార్థం ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మూడు రెవెన్యూ డివిజన్లు 22 మండల కేంద్రాలు, 4 మున్సిపల్ కార్యాలయా లలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిం చబడు తుందని, కావున అర్జీదారులు ఆయా స్థాయి లలో తమ సమ స్యలను నమోదు చేసుకొని పరిష్కారం పొందు దిశగా ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పర్యాటక రంగ అభివృద్ధిపై టూరిజం ఆర్ డి పవన్ కుమార్ తో ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 15. విశ్వం వాయిస్ న్యూస్.** ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి తో పాటు లొల్ల దేవాదాయశాఖ, నీటిపారుదల శాఖ భూముల్లో పర్యాటక రంగ అభివృద్ధిపై టూరిజం ఆర్ డి పవన్ కుమార్ తో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చర్చించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలన్నీ వినియోగించుకోవడం వల్ల అభివృద్ధితో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.


## కూటమి ప్రభుత్వంలోనే తల్లికి వందనం పథకం విడుదల...

మెట్ల రమణబాబు.



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ఏ నిబంధనలు లేకుండా తల్లికి వందనం పథకం విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. ఆదివారం కొమరగిరిపట్నం మెట్ల రామ్మూర్తి సొసైటీ సీఈఓ కొమ్మూరి సత్తిబాబు జన్మదిన వేడుకలకు రమణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం పథకం ఏ నిబంధనలు లేకుండా విడుదల చేయడంతో విద్యార్థుల తల్లితండ్రులు అభినందనలు తెలుపుతున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పిన హామీలు నెరవేర్చడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మెట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ ఎంపీపీ బుర్ర ఈశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, సుబ్బాలమ్మ దేవస్థానం చైర్మన్ పెద్దిరెడ్డి నాయుడు, గంధం శ్రీను, తో పాటు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే సందర్భంగా నిర్వహించిన డెంటల్ పరీక్షలు.




**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** ఉచిత డెంటల్ పరీక్షలు నిర్వహణ ఆదివారం నాడు ఫాదర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెంలో నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎపెక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో వైద్యులు పలువురికి ఉచితంగా డెంటల్ వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డా.పి.అపర్ణ,డా.హిప్నో పద్మా కమలాకర్, డా.సి.హెచ్.మౌనికడా.సిహెచ్.శ్రవణ్ కుమార్ డా.రమేష్ కుమార్,పి.దేవి, పి.చరిత తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతులకు అడ్డగా మారిన కొత్తపేట హైస్కూల్ గ్రౌండ్



**కొత్తపేట జూన్ 15. విశ్వం వాయిస్ న్యూస్.** ఎంతోమంది విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేరవేసిన కొత్తపేట కాలేజీ,కొత్తపేట హై స్కూల్ గ్రౌండ్ తాగుబోతులకు అడ్డాగా మారింది ముఖ్యంగా తాగుబోతులు సాయంత్రం కాలేజీ గ్రౌండ్ ను అపవిత్రం చేస్తున్నారు అటు ఆడుకునే పిల్లలకు ఇటు వాకింగ్ చేసే వారికి చాలా ఇబ్బందిగా ఉంది గతంలో పోలీసు వారు ఇటువంటి వారిపై చర్యలు తీసుకున్న రోజులు చాలానే ఉన్నాయి అయినా విధానం మారటం లేదు దీనిపై సదరు సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళం



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 15. విశ్వం వాయిస్ న్యూస్.** కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నకు కొత్తపేట వాస్తవ్యులు నేదునూరి సూర్యనారాయణ గారు,అనంత లక్ష్మి సత్యవతి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 1,00,000/- రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.

## రిటైనింగ్ వాల్ పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 15. విశ్వం వాయిస్ న్యూస్.** ఆత్రేయపురం మండలంలోని వద్దిపర్రు నీటి సంఘం పరిధిలో రాజవరం వద్ద అంకంపాలెం ఛానల్ కు రూ.9.87లక్షలతో తలపెట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడ్డ తండ్రి, కొడుకును అరెస్టు చేయాలని గ్రామస్థుల రాస్తారోకో

**దండేపల్లి :** మంచిర్యాల జిల్లా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్‌పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

## ప్రమాదవశాస్తుగా సెప్టిక్ ట్యాంక్‌లో పడిన ఆవును దూడను కాపాడిన పోలీసు వారు, స్థానిక నాయకులు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని, కూనవరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంక్ లో ప్రమాదవశాస్తుగా ఒక ఆవు దూడ పడిపోవడంతో,స్థానికులు చూసి పోలీసు వారికి,స్థానిక నాయకులు కు తెలియచేయడం తో వారు వెంటనే స్పందించి, జెసిబి సహాయంతో ఆవు దూడను బయటికి తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ వారు, స్థానిక నాయకులు యెడవల్లి భాస్కరరావు, స్థానిక ప్రజలు అల్లకి శ్రీను సూఫీ, క్రిస్మత్,మండా రాజు ఇంకా స్థానికులు పాల్గొన్నారు.అలాగే సెప్టిక్ ట్యాంకులో దిగి ఆవును బయటకు తీసిన వెంకటేష్ ను అభినందించారు.

## వైకాపా కార్యకర్త ఇంట వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పొన్నాడ



**తాళ్లరేవు, విశ్వం వా%ు%యిస్ న్యూస్:** ముమ్మిడివరం నియోజకవర్గంలోని తాళ్ళరేవు మండలంలో వైకాపా నాయకులు ఇంటిలో జరిగిన ఒక శుభకార్యానికి ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ , పితాని బాలకృష్ణ హాజరయ్యారు. పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తో పాటు తాళ్లరేవు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, తాళ్ళరేవు జడ్పిటిసి దొమ్మేటి శామ్యూల్ సాగర్, ఆకుల వెంకటేశ్వర్లు, స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే సందర్బంగా పలు చర్చిలలో వేడుకలు

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు మండల పరిధిలోని పలు చర్చిలు మరియు గ్రామాలలో ఫాదర్స్ డే వేడుకలు యువత ఘనంగా నిర్వహించుకున్నారు. తాళ్ళరేవు, మల్లవరం, పటవల, బొ డ్డువాని లంక గ్రామాల్లోని క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో యువత స్థానిక పాస్టర్ల ద్వారా కేకులు కట్ చేయించి పెద్దలైన వారికి మరియు సంఘ పాస్టర్లకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపి సన్మానాలు చేశారు. ఫాదర్స్ డే సందర్భంగా మందిరాలలోని ఫాదర్లు ఫాదర్స్ డే ప్రత్యేకతను మరియు ఫాదర్ అనగా తండ్రి యొక్క బాధ్యత విలువలు గురించి యువతకు బోధలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక యువత పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.

## ఫాదర్స్ డే పిల్లలకు మార్గదర్శి తండ్రి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** పిల్లల జీవితాల్లో తండ్రులు పోషించే పాత్ర అమోఘమని ఒక మార్గదర్శకుడిగా, మనోధైర్యాన్ని అందిస్తారని ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పితృ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తండ్రుల ప్రభావాన్ని గుర్తు చేసుకోవడానికి గాను ప్రతి సంవత్సరం జూన్ మూడో ఆదివారం ప్రపంచ పితృ దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. తండ్రి ప్రేమ, కష్టార్జితం వలన ప్రతి బిడ్డ ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దబడతారని అన్నారు. అనేక విశ్వాసాలు, సంస్కృతులు తండ్రులను గౌరవించడానికి నిర్దిష్ట ఆచారాలు ఉన్నాయని అన్నారు. తండ్రి- బిడ్డ సంబంధాలలో సానుకూల భావోద్వేగాలు, సామాజిక అభివృద్ధిని పెంపొందిస్తాయని పట్నాయక్ తెలిపారు. ట్రస్టు నిర్వాహకులు అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ పిఎంపి వైద్యులైన సూర్య ప్రకాష్ తన ముగ్గురు అమ్మాయిలను కూడా వైద్యులను చేశారని అన్నారు. కష్టపడి ముగ్గురు అమ్మాయిలకు కూడా ఉన్నత స్థానాన్ని కల్పించిన సూర్య ప్రకాష్ ను ప్రపంచ పితృ దినోత్సవ సందర్భంగా తమ ట్రస్ట్ తరఫున సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు, జీ. కృష్ణమోహన్, డాక్టర్ శిరీష ,ఎస్. శ్రీ నగేష్, ఓం నమశ్శివాయ ,రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# “తల్లికి వందనం” అందుకున్నాం ... థాంక్యూ సీఎం సార్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎన్.డి.ఏ. ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలును జూన్ 12 న ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. 2024 శాసనసభ ఎన్నికల్లో ఎన్.డి.ఏ. పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్ధానాల్లో ఒకటైన తల్లికి వందనంను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ తల్లికి వందన పథకం కూడా విజయవంతం ఔతుందని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) సోదరుడు సుబ్రహ్మణ్యం కుమార్తె వైష్ణవి నీట్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 532 వ ర్యాంక్, (ఈడబ్ల్యూఎస్ 33 వ ర్యాంక్) సాధించింది. ఈ సందర్భంగా ఆదివారం పెదనాపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్ళిన ఎమ్మెల్యే సత్యప్రభ ఎంతో ఆదరంతో వైష్ణవికి శాలువాను కప్పి, మొక్కను బహూకరించి అభినందించారు. కేకును కోసి అందరికీ పంచారు. భవిష్యత్తులో వైష్ణవి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అంటూ వైష్ణవిని దీవించారు. సరిగ్గా ఇదే సమయంలో తల్లికి వందనం నగదును అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరూ ఎమ్మెల్యే వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యేకు చిన్నారి



విద్యార్థులు శాలువాను కప్పి, పచ్చని మొక్కను బహూకరించి తమ అభిమానాన్ని చేతల్లో చూపించు కున్నారు. తల్లికి వందనం అందుతున్నందుకు థాంక్యూ సీఎం సార్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, థాంక్యూ ఎమ్మెల్యే మేడం అంటూ సత్యప్రభకూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా తల్లికి వందనం గురించే ప్రజలు మాట్లాడు కుంటున్నారన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టు కున్నారు. ఆయనకు మన నియోజకవర్గ ప్రజలు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపు తున్నాను అన్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది చదువుతున్న పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకూ తల్లికి వందనం ఇస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని లబ్ధిదారులు, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), ఆయన సోదరుడు గొల్లపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

**తల్లి వందనం వీరికి జమ చేయలేదు...**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ‘తల్లికి వందనం’ పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. అయితే, ఒకటో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జూలై 5 న నిధులు విడుదల కానున్నాయి. ఈ విద్యా సంవత్సరానికి (2025-26) సంబంధించి ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో చేరే విద్యార్థులకు ప్రస్తుతం నగదు జమ చేయలేదు. ఏపీ ప్రభుత్వం వీరందరికి జులై 5న తల్లికి వందనం నిధులను అకౌంట్‌లలో జమ చేయనుంది. ఎందుకంటే ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల వివరాలు వచ్చేందుకు కొంత సమయం పడుతుంది. అందుకే వీరికి జులై 5న జమ చేయాలని నిర్ణయించింది. 2025-26 విద్యా సంవత్సరం ప్రామాణికంగా ఈ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తారు.

# ఆదివాసి జెఏసి దీక్షలకు ఆర్థిక సహాయం

**ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్**

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు గారు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి సమాజం కోసం, ఆదివాసి సమాజ భవిష్యత్ కోసం ఆదివాసి జె ఏ సి వారు మూడు డిమాండ్ల నెరవేర్చలని రిలే దీక్షలు చేపట్టి ఈ రోజుకి 32 రోజులు విజయవంతంగా నడిపిస్తున్నందుకు ఆదివాసి జె ఏ సి వారికి మరియు ఇన్ని రోజులు మద్దతు తెలియజేస్తూ, ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ రిలే దీక్షలు విజయవంతం గా నడిపించడంలో మద్దతు ఇస్తూ పాల్గొన్న ఆదివాసి రాజకీయ నాయకులకు, ఆదివాసి సంఘాల వారికి, ఉద్యోగ సంఘాల వారికి



అందరికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము అని అన్నారు.మూడు డిమాండ్లలలో ఒక డిమాండ్ నెరవేరింది మిగిలిన రెండు డిమాండ్ లు కూడా నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అని అన్నారు ఆదివాసి జేఏసీ దీక్షలు ఇంకా కొనసాగుతునే ఉన్నాయి ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉంది కాబట్టి మన దీక్షలలో కూడా ఇంకా ఎక్కువ మంది ప్రజలు హాజరు అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని , ఆర్థిక సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత కూడా మన మీద ఉందని గుర్తు చేశారు ఆదివాసి సమాజ భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ దీక్షల్లో పాల్గొని మన డిమాండ్ లు సాధించడంలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు అలాగే మా ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి నుండి ఆదివాసి జేఏసీ దీక్షలకు కొంత ఆర్థిక సహాయంగా చింతూరు డివిజన్ జెఎసి వారికి మరియు ఏలూరు కె అర్ పురం డివిజన్ వారికి కలిపి 10000 వేలు రూపాయలు అందించినట్లు పేర్కొన్నారు అలాగే సామాజిక బాధ్యత కలిగిన వారు అందరూ కూడా ఆదివాసి జేఏసీ వారికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కరక అర్జున్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తాటి రామకృష్ణ, సభ్యులు సొందె వెంకటేశ్వర్లు, కారం రత్తయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభాగ్యులకు అన్నదానం

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సంవత్సరాలుగా అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాటికి 898 రోజులు అవుతుందని తాళ్లరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహ్మర్పన్ అభాగ్యులకు అన్నదానం గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం కొనసాగిస్తున్నామని, మండల పరిధిలోని పలు గ్రామాల్లోని అభాగ్యులైన ప్రజలకు ఆహారము మరియు ఆర్థిక సహాయాలు లైన్స్ క్లబ్ ప్రతినిధులు మరియు దాతల సహకారంతో అందిస్తున్నామని తెలిపారు. కొందరు అభాగ్యులకు గృహాలు లేని వారికి గృహాల నిర్మాణం కొరకు కొందరు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేస్తున్నారని,చాలామంది దాతలు వారి పుట్టిన రోజు సందర్భంగా మరియు వివాహ వార్షికోత్సవ సందర్భంగా మరియు కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఇలా చాలామంది వారి వారి కుటుంబాల ద్వారా లయన్స్ క్లబ్ ప్రోత్సాహంతో అన్నదానానికి ముందుకు వస్తున్నారని, అన్నదానం కార్యక్రమం నిర్వహించడానికి సహకరిస్తున్న దాతలకు లయన్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు




తెలిపారు. పలువురు మాట్లాడుతూ మండల పరిధిలోని లయన్స్ క్లబ్ సేవలు అత్యధికంగా ముందుకు కొనసాగించడం సంతోషకరమని, అనాధలకు అభాగ్యులకు అన్నదానం వస్త్ర దానం లయన్స్ క్లబ్ ద్వారా చేయడం వారి సేవాస్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకు శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు దాతలు పాల్గొన్నారు .

## ఆరోగ్యాన్ని పెంపొందించే సాధనం యోగ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** మానవ ఆరోగ్యాన్ని పెంపొందించే ప్రాచీన సాధనం యోగా అని జీవనశైలి సంబంధిత వ్యాధులను తగ్గించడంలో యోగాసనాలు సహాయపడతాయని యోగా గురువులు జి. కృష్ణమోహన్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఈనెల 21న ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగా దినోత్సవ విజయంపై సన్నద్ధత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందిని యోగాలో భాగస్వాములను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా ఈనెల 21న ఉదయం 6 గంటలకు బోటు క్లబ్ ఉద్యానవనంలో జరుగనున్న యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. యోగాసనాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే గాక నిద్రలేమి, ఒత్తిడి తగ్గడంతోపాటు కండరాలు పటిష్టమవుతాయని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర జిల్లా స్థాయి విజేతలకు రాష్ట్రస్థాయిలో పోటీలకు అవకాశం







**జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కాకినాడ**

**కాకినాడ స్పోర్ట్స్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లాలోనిఆయా మండలాలలో యోగాంధ్ర పోటీలలో విజేతలుగా నిలచిన వారు తేది.09.06.2025 నుండి 13.06.2025 వరకు 12 విభాగాలలో జరిగిన జిల్లా స్థాయి యోగాంద్ర పోటీలలో పాల్గొని జిల్లాస్థాయిలో విజేతలుగా నిలచి 3 కేటరిలలో (09-18 సం.లు , 19-35 సం.లు %ు% 35 సం.లు పైబడిన) 11 విభాగాలలో 45 మంది క్రీడాకారులు ది.16.06.2025 %ు% 17.06.2025 తేదిలలో, డాన్ బాస్కో స్కూల్ గుంటపల్లి, విజయవాడ నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు కాకినాడ జిల్లా తరుపునపాల్గొనుట నిమిత్తము ఆదివారం జిల్లా కలక్టర్ ఏర్పాటు చేసిన బస్ లో జిల్లా క్రీడా ప్రాధికర సంస్థ, కాకినాడ జిల్లా క్రీడా ప్రాంగణము నుండిక్రీడా కారులను తీసుకొని బస్ బయలుదేరినది. ఈ కాకినాడ టీం జట్టు తో పాటుగా శ్రీ వి.సతీష్ కుమార్, ఇంచార్జి జిల్లా క్రీడా అభివృద్ధిఅదికారి %ు% వెయిట్ లిఫ్టింగ్ కోచ్ కూడా జట్టుతో పాటు వెళ్ళియున్నారు. ఈ కార్యక్రములో శ్రీ వి.సతీష్ కుమార్, ఇంచార్జి జిల్లా క్రీడా అభివృద్ధి అదికారి %ు% వెయిట్ లిఫ్టింగ్ కోచ్ వారు, డా. ఎండి.షహజాద్ ఆలీ, జిల్లా ఆయుష్ అధికారి, శ్రీ శ్రీనివాస్, ఆయుష్ ఉద్యోగి శ్రీ జి.ఎన్.ఎస్.వి.ఎ.సత్యనారాయణ (రాజు), యోగా కోచ్,క్రీడాకారులు, క్రీడాకారుల తల్లి తండ్రులు మొదలగువారు పాల్గొనినారు. వీరు అందరుజిల్లా తరుపున ఆడుతున్నా క్రీడాకరులకు అల్ ద బేస్ట్ చెప్పియున్నారు.

చివరిగా కాకినాడ జిల్లా జట్టు బయలుదేరు బస్సునిడా. ఎండి. షహజాద్ ఆలీ, జిల్లా ఆయుష్ అధికారి, కాకినాడ జిల్లా వారు, జండా ఊపి ప్రారంభించారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వైసీపీ కరదీపిక ఆవిష్కరణ.



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై కరదీపిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నగర వైసీపీ కార్యాలయంలో జరిగింది. కాకినాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా,పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం, కాకినాడ పార్లమెంటు మాజీ సభ్యురాలు వంగా గీత, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరి చంద్రకళ దీప్తి, కాకినాడ సిటి వైఎస్ఆర్ సిపి ప్రెసిడె%శీ%టు సుంకర శివ ప్రసన్న, ముద్రగడ గిరి,మాజీ ఎం.ఎల్.సి శివకుమారి,మాజీమంత్రి తోట నరసింహం, కాకినాడ రూరల్ అధికార ప్రతినిధి అనసూరి ప్రభాకార్, సిటి అధికార ప్రతినిధి సుంకర విధ్యాసాగర్,కాకినాడ సిటి మున్సిఫల్ మాజీ మేయర్ సరోజ , వైఎస్ఆర్ సిపి నాయకులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు ,సీనియర్ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
సోమవారం 16 జూన్ 2025
www.viswamvoice.com





# పిసిఎం హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

## గురువులకు ఘన సన్మానం -ఆత్మీయ విందు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రకాశంనగర్ సెంటినరీ ఎయిడెడ్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల(1990) ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రూరల్ మండలం రాజవోలు గ్రామం శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. 1990లో సిపిఎం హైస్కూల్‌లో పదవ తరగతి పూర్తిచేసి, ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థులు అంతా 35 యేళ్ళ తర్వాత ఆత్మీయంగా కలుసుకుని ఆనాటి మధు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రులు అంతా ఆత్మీయంగా పలకరించుకుని చిన్న నాటి అల్లర్లను గుర్తు చేసుకున్నారు. ఎవరెక్కడ స్థిరపడ్డారు, పిల్లలు ఏమి చదువుతున్నారు వంటి విషయాలను ఆత్మీయంగా పంచుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి, గురువులకు పాదాభివందనం చేసి, వారి నుండి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు



మాట్లాడుతూ 35ఏళ్ళ తర్వాత ఈ విధంగా మీ అందరిని కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. జీవితంలో విలువలు పాటిస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వచనాలు అందించారు. ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించేందుకు 1990 బ్యాచ్ తరపున కిరణ్మయి, సుంకర శ్రీను, ఎంఎస్ఎన్ రెడ్డి, సాంబశివ, భరద్వాజ్, ప్రసాద్, తుమ్మిడి శ్రీను, తిమోతి, ముంత కృష్ణలు బాధ్యత తీసుకున్నారు. వారు మాట్లాడుతూ నెలరోజుల పాటు కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. సుమారు 72మంది ఆతీయ సమ్మేళనానికి హాజరయ్యారని తెలిపారు. విదేశాల్లో ఉన్న కొద్ది మంది హాజరుకాలేకపోయినప్పకీ, కార్యక్రమం నిర్వహణకు సహకరించారని ధన్యవాదాలు తెలియజేశారు. సభ అనంతరం ఆత్మీయ విందు అందజేశారు. అనంతరం గ్రూప్ ఫొటోలు దిగారు. చివరిగా మిత్రులు ఒకరిని ఒకరు వీడి వెళ్ళలేమంటూ బరువెక్కిన హృదయాలతో వీడ్కోలు చెప్పుకొని, తమ గమ్యస్థానాలకు బయలుదేరి వెళ్ళారు.

## పేద ప్రజల వైద్యానికి అధిక ప్రాధాన్యత

### - సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు.శనివారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు రూరల్ మండలం వెంకటనగరం గ్రామానికి చెందిన ఎరుబండి వీరన్నకు 1,89,038/- రూపాయలు, కోలమూరు గ్రామానికి చెందిన చెవ్వేటి కిషోర్ కుమార్ కు 1,50,415/- రూపాయలు, హుకుంపేట డి బ్లాక్ కు చెందిన ఇళ్ల అరుణకు 50,000/- రూపాయలు, పిడింగొయ్యి గ్రామానికి చెందిన పర్చూరు వెంకట నాగ దుర్గ లక్ష్మీనారాయణకు 42,833/- రూపాయలు, కాతేరు గ్రామానికి చెందిన కొల్లి వెంకట్రావుకు 30,514/- రూపాయలు, ధవలేశ్వరం గ్రామానికి చెందిన దువ్వాడ కమలకు 35,000/- రూపాయలు, కడియం మండలం పొట్టిలంక గ్రామానికి చెందిన నక్కిన నాగేశ్వరరావుకు 68,350/- రూపాయలు, కడియపులంక గ్రామానికి చెందిన పాఠంశెట్టి గోవిందు కు 63,070/- రూపాయలు, కడియపుసావరం గ్రామానికి చెందిన దివినీడి బాబుకు 40,000/- రూపాయలు, మొత్తం కలిపి 6,61,120/- సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమై ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని, రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా పేదల ఆరోగ్యంపై చొరవ చూపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దాతృత్వంతో అనేకమంది పేదలను ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ వెలుగుబంటి ప్రసాద్, ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఏ.ఎం.సీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, పంతం గణపతి, గట్టి సుబ్బారావు, పండూరి అప్పారావు, పాఠంశెట్టి రాంజీ, తాడేపల్లి నాగరాజు, ఉండవల్లి బంగార్రాజు, వరగోగుల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి శ్రీరామ్, కొల్లి దుర్గాప్రసాద్, చామంద్రి నాని తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ముప్పు




**కాకినాడ బోట్ క్లబ్, విశ్వం వాయిస్ న్యూస్:** వర్షాలు అధికంగా కురవడంతో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలని ఫార్మాసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ కాలంలో జలుబు, దగ్గు, ఎసిడిటీ, అజీర్ణం, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు కూడా వేధిస్తాయని అన్నారు .వీటి నివారణకు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలని శ్రీవాణి తెలిపారు. అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అరబిందో బకాయిలు తక్షణం ఇప్పించాలి

**కాకినాడ, కచేరిపేట, విశ్వం వాయిస్ న్యూస్:** 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కచేరిపేట సీఐటీయూ కార్యాలయం నందు 104 ఉద్యోగులు జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్ల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిశెట్టి త్రిమూర్తులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో 104 సర్వీసు నిర్వహణా సంస్థ అరబిందో రెండు నెలలు వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, ఆర్జిత సెలవుల మొత్తం, గ్రాట్యుటీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 104 సర్వీసులను నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగులకు ప్రతీ నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలోని 104 వాహనాల్లో ఖాళీగా ఉన్న స్థానాల్లో సీనియారిటీ ప్రకారం బదిలీలు చేసి, మిగిలిన స్థానాలకు కొత్త నియామకాలు తక్షణం జరపాలన్నారు. గత ఐదు సంవత్సరాలనుండి పాడయిపోయిన వాహనాల స్థానంలో కొత్త




వాహనాలు లేదా మరమ్మతులు చేయించాలని కోరారు. భవ్య యాజమాన్యం ప్రతీ నెల అన్నీ జిల్లాలో కూడా గ్రేవెన్స్ మీటింగ్ నిర్వహించి ఉద్యోగుల సమస్యలు పరిస్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలను పరీక్షలు చేస్తున్న 104 వాహనాల్లో క్షయ పరీక్షల నమూనాలు రవాణా మంచిది కాదని, ప్రభుత్వం పునరాలోచించికోని దీనిని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరావు, జిల్లా కోశాధికారి శ్రీను, డివిజన్ నాయకులు హరి ప్రసాద్, సతీష్, స్వర్ణ తేజ తదితర 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా యోగా దినోత్సవం




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజ్యసభ సభ్యులు కాకినాడలోని సానా సతీష్ బాబు కార్యాలయంలో 250 మందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఆయుష్ హాస్పిటల్ డాక్టర్ సయ్యద్, జేఎన్టీయూ యోగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధ, యోగాచారి చిట్టూరి చిట్టి బాబు, యోగా గురు వీర బాబు, డీఎస్ఏ కోచ్ రాజు, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస రావు,సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్,సీనియర్ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వర్లు, ఆనంద్ న్యూటన్,ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి,పి ఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరివర్తనలో పితృదినోత్సవం




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ పరివర్తన వీధి బాలల వసతిగృహంలో ప్రపంచ పితృ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.వసతిగృహ నిర్వాహకులు వక్కలంక రామకృష్ణకు బాలబాలికలు పితృదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ పుట్టామో తెలియని తమను వక్కలంక రామకృష్ణ తండ్రిలా అక్కున చేర్చుకుని ఆదరిస్తూ,విద్యాబుద్ధులు నేర్పిస్తూ సమాజంలో క్రమశిక్షణ కలిగిన పౌరులుగా స్తానం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా బాలలంతా ఏర్పాటు చేసిన కేకు రామకృష్ణ కోసి వారికి తినిపించారు.రామకృష్ణ మాట్లాడుతూ అనాదరణకు గురైన బాలలు గల ఒక పెద్ద కుటుంబానికి తాను తండ్రినని చెప్పారు. నా పరివర్తన పిల్లలకు ఎందరో సహాయసహకారాలు అందిస్తు తండ్రిలా ఆదరిస్తున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. తన భార్య సహకారాన్ని ఎప్పటికీ మరువలేనిదని సంతోషం వ్యక్తంచేశారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## గంగమ్మ తల్లి కలశ పూజ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ నగరంలో స్థానిక జగన్నాధపురం శివారు ఎటిమొగలో గల మత్స్యనారాయణ, గంగమ్మ తల్లి ఆలయంలో కాకినాడ మేకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి కలస పూజ జాతర మహోత్సవాల్లో భాగంగా 2 వ రోజు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సముద్రంలో వేట నిషేధ గడువు పూర్తయిన తర్వాత తిరిగి వేటకు వెళ్ళే ముందుగా గంగమ్మతల్లి అనుగ్రహం పొందే కార్యక్రమంలో భాగంగా ఈ పూజలు, జాతర చేయడం ఆనవాయితీగా వస్తుందని, మొదటి రోజు సిద్ధి వినాయకుడు, మత్స్య నారాయణస్వామి, భైరవ స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 2 వ రోజు శ్రీ గంగమ్మ తల్లికి 500 మహిళలు కలస పూజా కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లి ఆలయము నుండి ఏటిమొగ శివారు వరకు కలసలతో పాదయాత్ర చేస్తూ సముద్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సుమారు మూడు నెలల పాటు నిలిచిపోయిన



చేపల వేట తిరిగి జూన్ 15 న రాత్రి సముద్రంలోకి వేటకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల సంక్షేమానికి వారి అభివృద్ధి అనేగా పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే వేట నిషేధ సమయంలోనే మత్స్యకారులకు 20 వేల రూపాయలు పరిహారం అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు బలసాడి రంగారావు, పినపోతు తాతారావు, కాకినాడ మేకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి నాటి ధర్మారావు, కోశాధికారి చింతా పేర్రాజు, ఉపాధ్యక్షులు మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, కార్యదర్శులు చెక్కా లక్ష్మణరావు, వనమాడి కోయరాజు, పినపోతు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డుతో పలు ఆరోగ్య ప్రయోజనాలు




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రోజు గుడ్డు తీసుకోవడం వలన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తదితర పోషకాలు లభించి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని డాక్టర్ అద్దాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు గుడ్లు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డులో సంతృప్తి కొవ్వు, ఐరన్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయని అన్నారు. జీవక్రియను పెంచి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. గుండె జబ్బులు తగ్గడమే గాక ఎముకలు, కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు. గుడ్డులో ఎక్కువగా ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయని అన్నారు. అయితే ఉడికించిన గుడ్లను తీసుకోవడం మేలని డాక్టర్ అద్దాల తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్న ప్రసాద్, శిరీష, జీ. కృష్ణమోహన్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి స్వప్న?

**కొద్ది రోజులుగా కాంగ్రెస్‌కు దూరందూరం**

**పార్టీలో ప్రాధాన్యత లేదని సన్నిహితుల వద్ద ఆవేదన**

**కాషాయ కండువా కప్పుకొనేందుకు ఏర్పాట్లు**

**తాండూరు:** మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపరిమళ్ కాంగ్రెస్‌ను వీడి కాషాయదళంలో చేరనున్నా రా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. అధికార పార్టీలో తనకు సరైన గౌరవం దక్కడం లేదని అసంతృప్తిగా ఉన్న ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది తాండూరులో హాట్‌టాపిక్‌గా మారింది. పలువురు మాజీ కౌన్సిలర్లు సైతం స్వప్న బాటలో నడవనున్నట్లు సమాచారం.

**మహేందర్‌రెడ్డి వర్గం నుంచి..**

2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పట్నం మహేందర్‌రెడ్డి వర్గం నుంచి చైర్‌పర్సన్ అభ్యర్థిగా స్వప్న రేసులోకి వచ్చారు. మరో వైపు ఇదే పార్టీ నుంచి రోహిత్‌రెడ్డి వర్గం తరపున పట్లోల్ల దీపనర్సింహులు చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేశారు. 36 వార్డులున్న తాండూరులో మహేందర్‌రెడ్డి వర్గీయులు ఎక్కువమంది కౌన్సిలర్లుగా గెలుపొందారు. దీంతో చైర్‌పర్సన్ కుర్చీ కోసం పోటీ నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు నాయకులు కల్పించుకుని, చైర్‌పర్సన్ పదవీకాలాన్ని ఇద్దరూ చెరి సగం పంచుకోవాలని సూచించారు. మొదటిసారి స్వప్నకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో దీపకు వైస్ చైర్‌పర్సన్ కుర్చీ ఇచ్చి బుజ్జగించారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, కోర్టు కేసుల నేపథ్యంలో పదవీ కాలమంతా స్వప్ననే కొనసాగారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ సమావేశాలు నిర్వహించిన ప్రతీసారి గొడవలే జరిగాయి.





**రాష్ట్ర కమిటీ ఎన్నిక తర్వాతే..**

గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత స్వప్న కాంగ్రెస్‌లో చేరారు. అయితే పదవీ కాలం ముగిసిన తర్వాత ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి ఆమెకు ఆహ్వానం ఆగిపోయింది. ఈ విష యమై తన సన్నిహితుల వద్ద పలుమార్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈక్రమంలోనే బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల పలు కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బీజేపీ రాష్ట్ర కమిటీ నియామకం తర్వాతే కాషాయ తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తోంది.



## మోహన్ బాబుని కాల్చి చంపేస్తానన్న మోహన్ లాల్..

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందింది. భారీ పాన్ ఇండియన్ మూవీగా రూపొందిన కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. భారీ బడ్జెట్‌తో, స్టార్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ విష్ణు కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా మారనుంది. ఈ సినిమాలో మంచు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండడంతో పాటు నిర్మాతగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విశేషం ఏమిటంటే .. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పలు ఇండస్ట్రీ స్టార్ నటులు ఈ చిత్రంలో భాగమవుతున్నారు.అందుకే ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. ఇక సినిమా విడుదల సమీపిస్తున్న వేళ, మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో, తాజాగా కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మంచు విష్ణు, మోహన్ బాబు, డైరెక్టర్ ఆంటోనీ తదితర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ .. "ఇప్పటివరకు నేను కలిసిన స్వీటెస్ట్ పర్సన్స్ లో మోహన్ బాబు సర్ ఒకరు. ఆయన సుమారు 600 సినిమాల్లో నటించడం నిజంగా అద్భుతం అంటూ మోహన్ బాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతలో ఒక సరదా సంభాషణను మోహన్ బాబు.. మోహన్ లాల్‌తో షేర్ చేస్తూ .."మీరు నటించే సినిమాలో నేను విలన్‌గా నటించాలనుంది" అన్నారు. దీనికి మోహన్ లాల్ స్పందిస్తూ.."మీరే హీరో, నేనే విలన్‌గా చేస్తా.. ఆ ఛాన్స్ నాకు ఇవ్వండి" అంటూ నవ్వుతూ చెప్పారు.ఆంటోనీ ఇది సాధ్యమవుతుందా అని మోహన్ లాల్ కింద ఉన్న డైరెక్టర్ ను అడగ్గానే ఆయన ఓకే అన్నారు. వెంటనే మోహన్ లాల్ నవ్వుతూ.. "నేను విలన్ అయితే ఫస్ట్ సీన్‌లోనే మిమ్మల్ని కాల్చి చంపేస్తా అని అన్నారు. అయితే మోహన్ లాల్ ఈ మాటలు మలయాళంలో చెప్పడంతో మోహన్ బాబుకి అర్థం కాలేదు. వెంటనే విష్ణు వాటిని తెలుగులోకి అనువదించగా, మోహన్ బాబు నవ్వుతూ "వద్దు వద్దు,, అలా చేయొద్దు" అంటూ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు ఈ కాంబినేషన్‌ని తెరపై చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## లోకల్ ట్రైన్‌లో హీరోయిన్‌తో అసభ్య ప్రవర్తన..

ప్రస్తుతం దక్షిణాది సినిమా పరిశ్రమలో టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించిన ఆమె.. ఇప్పుడు తెలుగులో తొలి సినిమా చేస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తనకు ముంబై లోకల్ ట్రైన్ లో ఎదురైన ఓ చేదు సంఘటనను పంచుకుంది. ముంబై లోకల్ ట్రైన్ లో ప్రయాణిస్తున్న సమయంలో తనతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడని.. తన స్నేహితులతో కలిసి రాత్రి సమయంలో ఓ లోకల్ ట్రైన్ లో వెళ్తుండగా.. కంపార్ట్మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి ఓ వ్యక్తి తమ వైపు చూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని చెప్పుకొచ్చింది. ఆ సమయంలో తాను ఎంతో భయాందోళనకు గురయ్యానని.. ముంబైలాంటి నగరంలో మహిళల భద్రత లేదని చెప్పుకొచ్చింది. తాజాగా ఈ హీరోయిన్ కామెంట్స్ పై ముంబై పోలీసులు రియాక్ట్ అయ్యారు. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? తనే రాజాసాబ్ బ్యూటీ మాళవిక మోహనన్. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్న మాళవిక మోహనన్.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని చెప్పుకొచ్చింది. ఆమె కామెంట్స్ పై ముంబై పోలీసులు స్పందించారు. "మాళవిక గారు మేము మీ చెప్పిన విషయాలు చూశారు. మీకెదురైన అనుభవాన్ని పంచుకున్నారు. నగరలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనల అనుభవాలు చాలా కాలం వరకు ప్రభావాన్ని చూపిస్తుంటాయి. నగంరోల రోజులో ఏ సమయంలోనైనా .. లేదా ఎక్కడైనా ప్రయత్నిస్తుంటే దయచేసి 112, 100 నంబర్స్ కు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా మీకు అండగా నిలుస్తాము " అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ముంబై పోలీసుల ట్వీట్ నెట్టింట వైరలవుతుంది. ఇదిలా ఉంటే.. మాళవిక మోహనన్.. తమిళంలో సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పెట్ట సినిమాతో ఎక్కువగా ఫేమస్ అయ్యింది. ప్రస్తుతం డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ డ్రామా రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీతోనే మాళవిక తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. త్వరలోనే ఈ మూవీ టీజర్ రిలీజ్ కానుంది.








## 'కాంతార' షూటింగ్‌లో నటుడు రిషబ్ షెట్టికి ప్రమాదం

కన్నడ నటుడు రిషబ్ షెట్టి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్1కి వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గతేడాది ఈ సినిమాలో నటిస్తున్న జూనియర్ ఆర్టిస్ట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌కు ప్రమాదం చోటు చేసుకోగా.. ఆ తర్వాత కొన్నిరోజులకే కపిల్ అనే నటుడు నదిలో కొట్టుకుపోయి చనిపోయాడు. మరోవైపు అదే నెలలో రాకేశ్ పూజారి అనే మరో నటుడు గుండెపోటుతో కన్నుమూయగా.. నిన్న శనివారం రోజున కాంతారలో నటిస్తున్న మిమిక్రీ ఆర్టిస్ట్ కళాభవన్ నిజూ (43) సైతం గుండెపోటుతో మృతి చెందాడు. అయితే ఈ సంఘటనలు మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో నటుడు రిషభ్ షెట్టి కూడా ఉండడం విశేషం. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటకలోని మాణి జలాశయం వద్ద జరుగుతుండగా.. ఈ షూటింగ్‌లో పాల్గొన్న నటుడు రిషభ్‌షెట్టితో పాటు 30 మంది ఆర్టిస్ట్‌లు కలిసి ప్రయాణిస్తున్న బోట్ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే వారందరూ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. ఈ ఘటనలో కెమెరాతో పాటు సాంకేతిక పరికారలు కొట్టుకుపోగా.. రిషభ్‌తో పాటు పలువురు నటులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

## ప్రభాస్ 'ది రాజాసాబ్' టీజర్.. టైమ్ ఫిక్స్ చేసిన టీమ్



ఇంటర్నెట్ డెస్క్: ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న తరుణం రాబోతోంది. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాణ సంస్థ టీజర్ అప్‌డేట్‌ను ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. జూన్ 16న టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పుడు సమయాన్ని కూడా ప్రకటించింది. జూన్ 16, ఉదయం 10.52గంటలకు టీజర్‌ను విడుదల చేయనున్నట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. ప్రభాస్ సరికొత్త అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com